



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 6 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 73

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi






ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ అష్టమి సా.6.28, హస్త మ.12.49 నుంచి వ్యర్థం రా.11.28 నుండి 1.12 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.19 నుంచి 11.03 వరకు తిరిగి మ.2.45 నుంచి 3.29 వరకు

## జపాన్ భూకంపంపై
# మోడీ ఆవేదన



2 లో

- ప్రజలకు భారత్ తరపున సంఘీభావం
- జపాన్ ప్రధాని కిషిదాకు ప్రధాని మోడీ లేఖ!

భారీ భూకంపం తో ఇటీవల జపాన్ పశ్చిమ తీరం వణికిపోయింది. 7.6 తీవ్రతతో నోటో సమీపంలో సంభవించిన ప్రకృ్యాతి విపత్తు ధాటికి అనేక ఇళ్లు, ఇతర భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భూకంపం వల్ల నష్టపోయిన జపాన్‌తోపాటు అక్కడి ప్రజలకు భారత్ తరఫున సంఘీభావం తెలుపుతూ ఆ దేశ ప్రధాని కిషిదా కు లేఖ రాసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామిగా జపాన్‌తో తన అనుబంధాన్ని భారత్ విలువైనదిగా పరిగణిస్తుందని ప్రధాని మోదీ లేఖలో పేర్కొన్నారు. ఈ ఘటనపై తీవ్ర వేదనకు లోనయ్యానని చెప్పారు. మృ్యాతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రస్తుత విపత్కర సమయంలో భారత్ తరఫున సాధ్యమైన మేర సాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.




6 లో

## జప్తు చేసిన దానికి వడ్డీ ఎలా వస్తుంది?

- భారతీ సిమెంట్స్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ
- జగన్ అక్రమాస్తుల కేసులో ఎప్డీలపై తెలంగాణ హైకోర్టు తీర్పు
- ఆ తీర్పును తప్పుబట్టిన సుప్రీంకోర్టు
- తీర్పును పునఃపరిశీలించాలని హైకోర్టుకు సూచన

## ఢిల్లీలో సీఎం రేవంత్
# బిజీ బిజీ

- యూపీఎస్సీ చైర్మన్‌తో రేవంత్ భేటీ
- పలువురు కేంద్ర మంత్రులను కలిసిన ముఖ్యమంత్రి
- ఢిల్లీలో రెండోరోజు ముగిసిన సీఎం పర్యటన
- హైదరాబాద్‌కు రాక



3 లో

దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ ముఖ్యమంత్రి బిజీబిజీగా గడుపుతున్నారు. ఈరోజు (శుక్రవారం) ఉదయం యూపీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ మనోజ్ సోనీతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. టీఎస్పీఎస్సీ ప్రక్షాళనకు సహకరించాలని డాక్టర్ మనోజ్‌సోనిని ముఖ్యమంత్రి కోరారు. యూపీఎస్సీ చైర్మన్‌తో జరిగిన చర్చలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పటిష్టపరచడంపై తెలంగాణ సర్కార్ పలు సలహాలు సూచనలు కోరినట్లు తెలుస్తోంది.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు



5 లో

- ఐటీ స్టాక్స్ మద్దతుతో లాభాల్లో ముగిసిన మార్కెట్లు
- 179 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 52 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## కరోనా మరణాల కలవరం



2 లో

- 24 గంటల వ్యవధిలో 12 మంది మృతి
- కొత్తగా 761 కరోనా కేసులు నమోదు
- కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడి
- ఆంధ్రప్రదేశ్‌లో 128 కేసులు
- ఏపీలో 30 జేఎన్.1 కేసులు

## ఏపీ 30 ఏళ్లు వెనక్కి

- నాసిరకం మద్యం అమ్మి పేదల రక్తం తాగతున్నాడు
- సైకో జగన్‌ని ఇంటికి సాగనంపాలి
- అప్పడు ముద్దులు - ఇప్పు డు గుద్దులు
- కనిగిరి ఎమ్మెల్యే మనీ సూదన్‌గా మారాడు
- నన్ను, పవన్‌ను తిడితేనే టిక్కెట్టంట
- మంత్రులు, ఎమ్మెల్యేలకు బదిలీలేంటో?
- కనిగిరి రా కదలి రా బహిరంగసభలో టిడిపి అధినేత చంద్రబాబు

జగన్ నాసిరకం మద్యం అమ్మి పేదల రక్తం తాగుతున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం తక్కువ ధరకే ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. కనిగిరిలో తెలుగుదేశం పిలుస్తోంది.. రా కదలి రా బహిరంగసభలో ప్రసంగించారు. జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏపీని మరో 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పులివెందుల నుంచి వచ్చి చీమకుర్తి గ్రానైట్ దోచుకుంటున్నారు. కనిగిరి ప్రాంత ప్రజలు పేదరికంలో ఉన్నా....ఇతర ప్రాంతాల వలస వెళ్లి స్థిరపడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వా కనిగిరి రూపురేఖలు మారుస్తాను. అభివృ్యాద్ధి, సంక్షేమం టీడీపీ నినాదం. దేశంలో మొదటిసారి రెండు రూపాయలకే ఎన్టీఆర్ బియ్యం ఇచ్చారు. ప్రజలకి జగన్ ఇప్పుడు 10రూపాయలు ఇచ్చి 100 దోచుకుంటున్నారు. జగన్ ప్రభుత్వానికి సంపద సృ్యాష్టించడం తెలియదని మండిపడ్డారు.



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# జనం చెంతకే సంక్షేమం

- అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం
- ఇలా ప్రతి ఏడూ.. ఏటా రెండు పర్యాయాలు
- లబ్ధిదారులు ఎవ్వరూ సంక్షేమ పథకాలు మిస్ కావొద్దు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



2 లో

అర్హత ఉన్న ఏ లబ్ధిదారు కూడా సంక్షేమ పథకాలను మిస్ కాకుండా చూడాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మన ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుందని, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి పథకాన్ని వర్తింప చేయాలనే తలంపుతోనే ఈ మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. ఈ కార్యక్రమం ద్వారా 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను సీఎం జగన్ జమ చేశారు.

## అంతా ఇంతే!




మీ పిలుపుతో వైసీపీలో అసమ్మతి వచ్చేస్తుందేమో సార్

## ఈనెల 22న ఇంటింటా రామ జపం



3 లో

- రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ కోసం ఎదురుచూస్తున్న హిందువులు
- హిందూ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించడం దురదృష్టకరం
- వీటన్నిటికీ కారణం కాంగ్రెస్
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు

## ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉత్కంఠ

- పాలక పక్షం రెండు స్థానాలకు పోటీ చేస్తుందా!
- ఒక స్థానంపై భారత రాష్ట్ర సమితి పార్టీ గురి
- కాంగ్రెస్‌కు సవాల్‌గా మారిన ఎమ్మెల్సీల ఎన్నిక
- కీలకంగా మారనున్న మజ్లిస్ పాత్ర




3 లో

## ఆర్5 జోన్‌లో ఇళ్లపైనా
## ఏపీ సర్కార్‌కు నిరాశ



2 లో

- ఏప్రిల్‌కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు !
- ఇళ్ల నిర్మాణం ఎన్నికల వరకూ సాధ్యమయ్యే అవకాశాలు లేనట్టే

అమరావతిలో ఆర్-5 జోన్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ ఏప్రిల్‌కు వాయిదా వేసింది సుప్రీంకోర్టు . వెంటనే విచారణ జరపాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విజ్ఞప్తి చేశారు.

## మా భూమిలో
# నీ బొమ్మతో ఎందుకో

- న్యాయవాదులతో సమావేశమైన పవన్ కల్యాణ్
- ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చర్చ
- పట్టా పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకన్న జనసేనాని
- రాజ్యాంగం ప్రకారం వెళ్లేవారు ఇలాంటి పనులు చేయరని వ్యాఖ్యలు

నేను ఇచ్చేవాడ్ని, మీరు తీసుకునేవాళ్లు... అందరూ నాకు లోబడి ఉండాలి అనే మైండ్ సెట్ జగన్ ది అంటూ జనసేనాని పవన్ కల్యాణ్ విమర్శనాస్త్రాలు సంధించారు. పవన్ కల్యాణ్ ఇవాళ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో న్యాయవాదులతో సమావేశం అయ్యారు.



2 లో

సూర్య
విజయవాడ
శనివారం
6 జనవరి 2024
2




# వారసత్వంగా వచ్చిన భూమిలో జగన్ బొమ్మతో రాళ్లు ఎందుకో అర్థం కావడం లేదు

● న్యాయవాదులతో సమావేశమైన పవన్ కల్యాణ్ ● ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చర్చ ● పట్టా పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకన్న జనసేనాని

నేను ఇచ్చేవాడ్ని, మీరు తీసుకునేవాళ్లు... అందరూ నాకు లోబడి ఉండాలి అనే మైండ్ సెట్ జగన్ ది అంటూ జనసేనాని పవన్ కళ్యాణ్ విమర్శనాస్త్రాలు సంధించారు. పవన్ కళ్యాణ్ ఇవాళ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో న్యాయవాదులతో సమావేశం అయ్యారు. ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై న్యాయవాదులు పవన్ కు వివరించారు. దీనిపై పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారసత్వంగా వచ్చే భూమిలో జగన్ బొమ్మతో రాళ్లు ఏమిటో అర్థం కావడంలేదని అన్నారు. పట్టా పుస్తకాల్లో జగన్ ఫొటో అవసరమా? రాజ్యాంగం ప్రకారం నడుచుకునేవారిలో ఇలాంటి ఆలోచనలు ఉండవు, ఇటువంటి పనులు చేయరు అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆస్తులు దోచుకోవడాన్ని సులభతరం చేసేందుకే ఈ చట్టం తీసుకువచ్చినట్టుందని విమర్శించారు. ఈ భూ హక్కు చట్టాన్ని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారని, కానీ ఇందులోని అంశాలను ముందుగానే అమలు చేస్తున్నారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. అయితే, ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లోని అంశాలు న్యాయవాదులకు అర్థమైనంత సులభంగా సామాన్య ప్రజలకు అర్థం కావని, అందుకే దీని గురించి అందరికీ అర్థమయ్యేలా చెప్పాల్సిన అవసరం మనపై ఉందని అన్నారు. ఈ చట్టాన్ని రెండుజుల పాటు పూర్తిగా అధ్యయనం చేస్తానని పవన్ చెప్పారు. ఆ తర్వాత, చట్టంలోని విషయాలను ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా సాధారణ పరిభాషలో వివరిస్తానని పేర్కొన్నారు.

# జపాన్ భూకంపంపై మోడీ ఆవేదన

● ప్రజలకు భారత్ తరపున సంఘీభావం ● జపాన్ ప్రధాని కిషిదాకు ప్రధాని మోడీ లేఖ!



డిల్లీ: భారీ భూకంపం తో ఇటీవల జపాన్ పశ్చిమ తీరం వణికిపోయింది. 7.6 తీవ్రతతో నోటో సమీపంలో సంభవించిన ప్రకృతి విపత్తు ధాటికి అనేక ఇళ్లు, ఇతర భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భూకంపం వల్ల నష్టపోయిన జపాన్‌తోపాటు అక్కడి ప్రజలకు భారత్ తరఫున సంఘీభావం తెలుపుతూ ఆ దేశ ప్రధాని కిషిదా కు లేఖ రాసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామిగా జపాన్‌తో తన అనుబంధాన్ని భారత్ విలువైనదిగా పరిగణిస్తుందని ప్రధాని మోదీ లేఖలో పేర్కొన్నారు. ఈ ఘటనపై తీవ్ర వేదనకు లోనయ్యానని చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రస్తుత విపత్కర సమయంలో భారత్ తరఫున సాధ్యమైన మేర సాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఇటీవలి భూకంపానికి జపాన్‌లో ఇప్పటివరకు 92 మంది మృతి చెందారు. 240 మందికిపైగా పౌరుల ఆచూకీ లభించాల్సి ఉంది. సహాయక చర్యల్లో పాల్గొనే సిబ్బంది సంఖ్యను అధికారులు రెట్టింపు చేసి, 4,600కు పెంచారని స్థానిక వార్తాసంస్థలు తెలిపాయి. బాధితులను ఆదుకోవడంలో ఎటువంటి అవకాశాలను వదిలేయవద్దని, చివరి వరకు ప్రయత్నాలు కొనసాగించాలని అధికారులకు ప్రధాని కిషిదా ఆదేశించారు.



# జనం చెంతకే సంక్షేమం

● అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం ● ఇలా ప్రతి ఏడూ..ఏటా రెండు పర్యాయాలు ● జనవరి, జూన్‌లో అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన వారికి జూన్, జూలైలో ● లబ్ధిదారులు ఎవ్వరూ సంక్షేమ పథకాలు మిస్ కావొద్దు ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : అర్హత ఉన్న ఏ లబ్ధిదారు కూడా సంక్షేమ పథకాలను మిస్ కాకుండా చూడాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మన ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుందని, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి పథకాన్ని వర్తింప చేయాలనే తలంపుతోనే ఈ మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. ఈ కార్యక్రమం ద్వారా 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను సీఎం జగన్ జమ చేశారు. ఇలా ఏటా రెండు పర్యాయాలు జనవరిజూన్ మధ్య అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణంతోనైనా మిగిలిపోయిన వారికి జూన్‌జూలై లోను, అలాగే, జూలై నుంచి డిసెంబర్ వరకు మిగిలిపోయిన వారికి డిసెంబర్‌జనవరిలో సాయం అందిస్తున్న విషయం తెలిసిందే.

**సంతృప్తి నిచ్చే గొప్ప కార్యక్రమమిది :** ఈ రోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం జరుగుతుంది. నా దగ్గర నుంచి మొదలుపెడితే.. కలెక్టర్లు, అక్కడ నుంచి సచివాలయస్థాయి వరకు ప్రతి ఒక్కరికీ ఇదొక పెద్ద సంతృప్తినిచ్చే కార్యక్రమం. ఎవరికైనా, ఎప్పుడైనా ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం దాన్ని పరిష్కరించడం కోసం వాళ్ల తరవున మంచి సేవకుడిగా ఉందన్న భరోసా కల్పించే కార్యక్రమం ఇది. ఎవరైనా ఏ కారణంచేతనైనా పొరపాటు ఒక పథకం వాళ్లకు అందకపోతే ఆ పథకంలో వాళ్లకు అర్హత ఉండి కూడా అందకపోయిన పరిస్థితులు వచ్చినప్పుడు.. ఆ స్కీం అయిపోయిన నెల రోజులలోపు వారికి టైం ఇచ్చి, మరలా దరఖాస్తు పెట్టించి.. దాన్ని వెరిఫై చేయించి, ఆరునెలల్లోపు ఆ లబ్ధిదారుడికి అందజేసే మంచి కార్యక్రమం జరుగుతుంది.

ప్రజలకు ప్రభుత్వం తోడుగా నిలబడుతుంది : ప్రజలకు ఈ ప్రభుత్వం తోడుగా నిలబడుతుందనే జవాబు చెప్పే సంకేతం ఈ కార్యక్రమం వల్ల జరుగుతుంది. ప్రతి ఆరునెలలకొకసారి క్రమం తప్పకుండా జూన్, జూలైలో ఒకసారి, మరలా డిసెంబరు, జనవరి నెలల్లో మరొక్కసారి ఆ ఆరునెలలకు సంబంధించిన పథకాలకు.. తెలియక దరఖాస్తు చేసుకోకపోయినా, దరఖాస్తు చేసుకోవడంలో ఏదైనా పొరపాట్లు వల్లనో, కావల్సిన పత్రాలు ఇవ్వని పరిస్థితుల్లో కానీ, ఆధార్‌తో మిస్‌మ్యాచ్ వంటి ఇతరత్రా కారణాల వల్ల.. ఆరు నెలల్లో ఆయా పథకాలు రాని పరిస్థితి ఉంటే.. ఏ ఒక్కరూ మిస్ కాకుండా ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం.

2021లో మొదలుపెట్టి- ఆరునెలలకోమారు : 2021లో ఈ కార్యక్రమం మొదలుపెట్టి ప్రతి ఆరు నెలలకొకమారు చేస్తున్నాం. ఈ ఐదు పర్యాయాలను లెక్కలోకి తీసుకుంటే దాదావు రూ.1,700 కోట్లు అర్హత ఉండి పొరపాటున మిస్ అయిన లబ్దిదార్లకు మరలా తోడుగా నిలబడుతూ వారికి అందించాం. ఇందులో భాగంగా వివిధ పథకాలకు సంబంధించి దాదావుగా 68,990 మందికి లబ్ధి చేకూరుస్తూ సుమారు రూ.98 కోట్ల మొత్తాన్ని వాళ్ల అకౌంట్ల ద్వారా అందిస్తున్నాం.

వివిధ పథకాల్లో మిస్ అయిన వారికి అండగా : అమ్మఒడి కార్యక్రమాన్ని మనం తీసుకొచ్చినపుడు 42.62 లక్షల మంది అర్హత పొందారు. వారందరి ఖాతాల్లోకి డబ్బులు పడ్డాయి. ఈ పథకానికి సంబంధించి వివిధ కారణాల వల్ల మిస్ అయిన మరో 40,616 మంది మరలా దరఖాస్తు చేస్తుకుంటే ఇవాళ నగదు అందిస్తున్నాం. అలాగే జగనన్న చేదోడు ద్వారా అప్పట్లో 3.25లక్షల మందికి మంచి జరిగింది. ఇప్పుడు వివిధ కారణాల వల్ల అందుకోలేకపోయిన మరో 15వేల మందికి ఇస్తున్నాం. ఈబీసీ నేస్తం కింద అప్పుడు 4.40 లక్షల మందికి మంచి జరగ్గా.. ఇప్పుడు మరో 4,180 మందికి లబ్ధి జరుగుతుంది. వైఎస్సార్ వాహనమిత్ర ద్వారా అప్పట్లో 2.80లక్షల మందికి మంచి జరగ్గా ఇప్పుడు మరో 3,030 మందికి మంచి చేస్తున్నాం. మత్స్యకారభరోసా ద్వారా అప్పుడు 1.20లక్షల మందికి మంచి జరగ్గా.. ఇవాళ మరో 2వేల మందికి లబ్ధి జరుగుతుంది. కళ్యాణమస్తు షాదీతోఫా ద్వారా అప్పట్లో 29,934 మందికి మేలు జరిగితే ఇప్పుడు 1,912 మందికి లబ్ధి జరుగుతుంది. వైఎస్సార్ కాపునేస్తం ద్వారా 3.60 లక్షల మందికి అప్పుడు మేలు జరగ్గా ఇవాళ మరో 1,884 మందికి మంచి చేస్తున్నాం. నేతన్న నేస్తం ద్వారా అప్పట్లో 80,686 మందికి మంచి జరగ్గా ఇవాళ మరో 352 మందికి మంచి చేస్తున్నాం.

1.17 లక్షల కొత్త పెన్షన్లు : వీళ్లే కాకుండా కొత్తగా మరో 1,17,161 మందికి పెన్షన్లు మంజూరు చేసే కార్యక్రమం. ఆరునెలలకొకమారు మిగిలిపోయిన వారు అర్హులై ఉంటే దరఖాస్తు చేసుకుంటే వెరిఫై చేసి మంజూరు చేసే కార్యక్రమం చేస్తున్నాం. మరో 1,11,321 మందికి కొత్త బియ్యం కార్డులను కూడా ఈ నెల నుంచి అందిస్తున్నాం. మరోవైవు 6,314 మందికి కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులు, 34,623 మందికి కొత్తగా ఇళ్లస్థలాలు అందిస్తున్నాం. ఇవన్నీ కూడా పథకమేదైనా ఆరునెలలకొకమారు అర్హులెవరూ మిస్ కాకూడదు అని, పేదవారు ఇబ్బందిపడకూడదని, సాచ్యురేషన్ పద్ధతిలో వివక్షకు తావులేకుండా, లంచం అనే పదానికి తావులేకుండా ఈ కార్యక్రమాన్ని జరిపిస్తున్నాం. పథకం అయిన వెంటనే నెల రోజులు గడువు ఇచ్చి వారు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తు.. వారితో దరఖాస్తు పెట్టిస్తున్నాం. దీనికోసం వాలంటీర్ సేవలు అందుబాటులో ఉంచుతున్నాం. సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. లేదంటే జగనన్నకు చెబుదాం 1902కు కాల్ చేసినా అక్కడ నుంచే వాళ్లు ఎలా అప్లై చేసుకోవాలి, ఏ పత్రాలు ఇవ్వాలన్నది గైడెన్స్ ఇస్తారు.



# కరోనా మరణాల కలవరం

● 24 గంటల వ్యవధిలో 12 మంది మృతి ● కొత్తగా 761 కరోనా కేసులు నమోదు ● కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడి ● ఆంధ్రప్రదేశ్‌లో 128 కేసులు ● ఏపీలో 30 జేఎన్.1 కేసులు



డిల్లీ: దేశంలో కరోనా మరణాలు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. గడిచిన 24 గంటల్లో 12 మంది ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా కొత్తగా 761 కొవిడ్-19 కేసులు నమోదైనట్లు కేంద్రం పేర్కొంది. అయితే, యాక్టివ్ కేసుల సంఖ్య 4,423 నుంచి 4,334కి తగ్గినట్లు తెలిపింది. కేరళలో 1,249 క్రియాశీల కేసులు ఉండగా.. కర్ణాటకలో 1,240, మహారాష్ట్రలో 914, తమిళనాడులో 190, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో 128 చొప్పున ఉన్నాయి. తాజాగా కేరళలో ఐదుగురు, కర్ణాటకలో నలుగురు, మహారాష్ట్రలో ఇద్దరు, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్రం వెల్లడించింది. మరోవైవు దేశవ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసుల సంఖ్య కూడా పెరుగుతోంది. జనవరి 4 నాటికి 12 రాష్ట్రాల్లో 619 కేసులు నమోదైనట్లు అధికారిక వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. ఒక్క కర్ణాటకలోనే అత్యధికంగా 119 కేసులు నమోదు కాగా.. కేరళలో 148; మహారాష్ట్రలో 110; గోవా 47; గుజరాత్ 36; ఆంధ్రప్రదేశ్ 30; తమిళనాడు 26; దిల్లీ 15; రాజస్థాన్ 4; తెలంగాణ 2; ఒడిశా, హరియాణాలలో ఒక్కొక్కటి చొప్పున నమోదయ్యాయి. కొవిడ్ ఉపరకం జె.ఎన్.1 వెలుగు చూసిన తర్వాత డిసెంబర్ 5 నుంచి దేశవ్యాప్తంగా రెండంకెల సంఖ్యలోనే కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఈ మధ్య కాలంలో చలితీవ్రత పెరగడంతో కొవిడ్ కేసుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఇటీవల కరోనా కారణంగా ఒకరిద్దరు మాత్రమే మృతి చెందగా, తాజాగా 24 గంటల వ్యవధిలోనే 12 మంది ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది.

# ఆర్ 5 జోన్‌లో ఇళ్లపైనా ఏపీ సర్కార్‌కు నిరాశ

● ఏప్రిల్‌కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు ! ● ఇళ్ల నిర్మాణం ఎన్నికల వరకూ సాధ్యమయ్యే అవకాశాలు లేనట్టే



అమరావతిలో ఆర్-5 జోన్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ ఏప్రిల్‌కు వాయిదా వేసింది సుప్రీంకోర్టు . వెంటనే విచారణ జరపాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనానికి రాష్ట్ర ప్రభుత్వం తరవు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విజ్ఞప్తి చేశారు. అయితే రాజధానికి సంబంధించిన ప్రధాన పిటిషన్ ఇదేనని, ధర్మాసనం ముందు పెండింగ్‌లో ఉందని రైతుల తరవు న్యాయవాది దేవదత్ కామత్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమయంలో ఏపీ ప్రభుత్వం పేదలకు సెంటు భూమి ఇచ్చి నివాస గృహాలు.. నిర్మించేందుకు చేసిన ప్రయత్నాలు అడ్డుకున్నారని సింఘ్వీ వాదించారు. ఏం జరుగుతుందో తమకు అన్నీ తెలుసన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా సింఘ్వీ విజ్ఞప్తిని తోసిపుచ్చారు. ఏప్రిల్‌లో నాన్ మిస్లేనియస్ డే రోజు విచారణ జరుపుతామని తెలిపి వాయిదా వేసింది. అందరికీ ఇళ్లు పథకం కింద అందుబాటులో ఉండే ట్రో వాటి నిర్మాణాలు చేప్టడానికి వీలుగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్ 5 పేరుతో జోన్ ఏర్పాటు చేసింది. అమరావతిలో పరిధిలో కూడా అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను ఇవ్వడానికి ఆర్ 5 జోన్‌ను నోటిఫై చేసింది. తుళ్లూరు మండలంలోని మందడం, ఐనవోలు, మంగళగిరి మండలంలోని కృష్ణాయపాలెం, నిడమర్రు, కురగల్లు గ్రామాల పరిధిలో నిర్మించాలని నిర్ణయించారు. దీనిపై రాజధాని ప్రాంత రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ఇళ్ల నిర్మాణాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాన్ని నిలువరించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలపై జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హారిలతో కూడిన హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపైనే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది.

మూడు రోజుల కిందట ఏపీ రాజధాని అమరావతి కేసు ఈ రోజు సుప్రీంలో ఏప్రిల్‌కు వాయిదా పడింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసినపిటిషన్‌పై విచారణ చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త ధర్మాసనం ఈ కేసును ఏప్రిల్ కు వాయిదా వేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు సూచించింది. గత ఏడాది జూలైలో డిసెంబర్‌కు వాయిదా వేసింది. అయితే డిసెంబర్ లో విచారణకు రాలేదు. జనవరిలో విచారణకు వచ్చింది కానీ ఏప్రిల్ కు వాయిదా పడటంతో అప్పటికి ఏపీలో ఎన్నికల ప్రక్రియ దాదావుగా ముగిసిపోతుంది. రాజధాని అంశానికి ఓ ముగింవు వస్తుందని అంచనా వేస్తున్నారు.

అమరావతిపై తదుపరి చట్టాలు చేయడానికి వీల్లేదని హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చి రిట్ ఆఫ్ మాండమస్ ప్రకటించింది. అయితే చట్టాలు చేయడానికి వీల్లేదని ప్రకటించడం .. తమ అధికారాల్లో జోక్యం చేసుకోవడమేనని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. అయితే హైకోర్టు తీర్పు వచ్చిన వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించలేదు. ఆరు నెలల ఆలస్యంగా సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసింది. వేగంగా విచారణ చేయాలని పదే పదే ఏపీ ప్రభుత్వ లాయర్లు సుప్రంకోర్టును కోరారు. అయితే విచారణ అంత కంటే ఎక్కువగా ఆలస్యమవుతోంది. గతంలోనే జూలైకు వాయిదా పడటంతో ఏపీ ప్రభుత్వానికి నిరాశ ఎదురయింది. తీర్పుపై స్టే వస్తే రాజధానిని విశాఖ మార్చాలని సీఎం జగన్ అనుకున్నారు. కానీ కేసు విచారణ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది.

# ఏపీ 30 ఏళ్లు వెనక్కి



కనిగిరి... జగన్ నాసిరకం మద్యం అమ్మి పేదల రక్తం తాగుతున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం తక్కువ ధరకే ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. కనిగిరిలో తెలుగుదేశం పిలుస్తోంది.. రా కదలి రా బహిరంగసభలో ప్రసంగించారు. జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏపీని మరో 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వులివెందుల నుంచి వచ్చి చీమకుర్తి గ్రానైట్ దోచుకుంటున్నారు. కనిగిరి ప్రాంత ప్రజలు పేదరికంలో ఉన్నా....ఇతర ప్రాంతాల వలస వెళ్లి స్థిరపడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వా కనిగిరి రూపురేఖలు మారుస్తాను. అభివృద్ధి, సంక్షేమం టీడీపీ నినాదం. దేశంలో మొదటిసారి రెండు రూపాయలకే ఎన్టీఆర్ బియ్యం ఇచ్చారు. ప్రజలకి జగన్ ఇప్పుడు 10రూపాయలు ఇచ్చి 100 దోచుకుంటున్నారు. జగన్ ప్రభుత్వానికి సంపద సృష్టించడం తెలియదన మండిపడ్డారు. 2019 లో ఒక్క ఛాన్స్ ఇచ్చారు, ఇప్పుడు మోసపోయామని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో జగన్ ముద్దులు పెట్టి ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారు. రాష్ట్రాన్ని సైకో చేతిలో పెడితే ఐదేళ్లలో ఐదు కోట్ల మంది బాధితులు అయ్యారు. టీడీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇస్తే....జగన్ గంజాయి ఇస్తున్నాడు. జగన్ ప్రభుత్వంలో వీరబాదుడు. దేశంలో పెట్రోల్, డీజిల్, ఏపీలో విద్యుత్ ఛార్జీలు ఎక్కువ ఉన్నాయన్నారు. జగన్ దోపిడీ వల్ల విద్యుత్ బిల్లులు పెరిగాయి. చెత్త నుంచి సంపద సృష్టించాలని మేం ప్రయత్నించాం. చెత్త మీద పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుంభకోణాలు జరుగుతున్నాయి. టీడీపీ ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా ఇస్తే జగన్ ట్రాక్టర్ ఇసుకకి 5000 వేల రూపాయలు వసూలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామని జగన్ లో భయం మొదలైందని పేర్కొన్నారు. అందుకే సర్వేల మీద సర్వేలు చేయిస్తున్నాడని... మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎంపీలను ట్రాన్స్ ఫర్లు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఒక నియోజకవర్గంలో చెత్తను తీసుకెళ్లి మరో నియోజకవర్గంలో పడేస్తున్నాడని, అలా చేసినంత మాత్రాన చెత్త కాస్తా బంగారం అవుతుందా తమ్ముళ్లూ...? అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు కూడా ఇలా ట్రాన్స్ ఫర్లు ఉంటాయని తానెప్పుడూ వూహించలేదని చంద్రబాబు సెటైర్లు వేశారు. మీ ఇంట్లో చెత్తను ఎక్కడేస్తాం... చెత్త కుండీలో వేస్తాం. కానీ ఈ ముఖ్యమంత్రి చెత్తను తీసుకెళ్లి వేరే నియోజకవర్గంలో వేస్తాడంట! ఇక్కడి పార్లమెంటు స్థానం పరిధిలో ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు.

# నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు జరగాలి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు జరగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. అలాగే వార్తా ప్రభ దినపత్రిక ఎప్పటిలాగే తన విశిష్టతను చాటుకొంటూ ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. 2024 క్యాలెండర్ ని మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు తన స్వగృహంలోని కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. అలాగే విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తన ఛాంబరులో వార్తా ప్రభ దినపత్రిక 2024 క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఆమె కూడా వార్తా ప్రభ దినపత్రిక లో వచ్చే వార్తల తీరుపై అభినందించారు. కార్యక్రమంలో వార్తా ప్రభ దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ యేమినేని వెంకట రమణ, సీనియర్ జర్నలిస్టులు ఇస్కా రాజేష్ బాబు, తాళ్లూరి అనిల్ కుమార్, నాగోతి శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్), దుర్గాశి సాయి కుమార్, పిల్లా ఆనంద్, వైసీపీ కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయరెడ్డి, భాపతి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై
# కొడాలి నాని విమర్శలు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ లపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని తనదైన శైలిలో మరోసారి విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు బీసీలను పట్టించుకోని చంద్రబాబు... ఇప్పుడు బీసీ భజన చేస్తే ఎవరు పట్టించుకుంటారని ఆయన ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ ను వెనకాల పెట్టుకుని తిరుగుతున్న చంద్రబాబు... బీసీలు తన వెన్నెముక అంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు.

దివంగత ఎన్టీఆర్ తీసుకొచ్చిన కార్యక్రమాలను కొనసాగించడం తప్ప బీసీల కోసం చంద్రబాబు చేసిందేముందని కొడాలి నాని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ బీసీలకు నాలుగు రాజ్యసభ పదవులు ఇచ్చారని... తన రాజకీయ ప్రస్థానంలో ఒక్క బీసీనైనా చంద్రబాబు రాజ్యసభకు పంపించారా? అని అడిగారు. ఓసీ రిజర్వుడు పదవులను కూడా బీసీలకు ఇస్తూ... బీసీలకు జగన్ ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని చెప్పారు. 2024 ఎన్నికల తర్వాత చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడి మబ్బులన్నీ విడిపోతాయని అన్నారు.

# జనవరి 31న భీమవరంలో ఎమ్మెల్సీల సదస్సు



భీమవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : శాసన మండలిలో ఎమ్మె ల్సీలు పాటించ వలసిన విధి, విధా నాలపై భీమవ రంలో ఎమ్మె ల్సీల రాష్ట్ర స్థాయి సదస్సు ను నిర్వహి స్తున్నట్లు రాష్ట్ర శాసన మండల చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ తెలిపారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని శాసనమండలి చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ లతో కలిసి ఎమ్మెల్సీల సదస్సు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ మాట్లాడుతూ శాసనమండలి యొక్క విధి, విధా నాలు, క్వశ్చన్ అవర్, షార్ట్ డిస్కషన్స్, సభలో సభ్యులు వ్యవహరించవలసిన తీరు, అనుసరించవలసిన నిబంధనలు, సూచనలు, తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎమ్మెల్సీలతో సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సు నిర్వహ ణకు భీమవరం బివి రాజు కాలేజ్ (విష్ణు కాలేజ్) ను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల క్రిందట ఇటువంటి సదస్సును నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించడానికి ఆలోచన చేయడం జరిగిందన్నారు. సదస్సు నిర్వహణ ప్రాంతంలో బందోబస్తు, పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణ, అతిథులకు ఆహ్వానం, అతిథి మర్యాదలు, స్థానికంగా ఉన్న చర్చి, మసీదు, దేవాలయంలలో దర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## సంక్రాంతి ప్రత్యేక బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం : ఆర్టీసీ ఎండీ సజ్జనార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:సంక్రాంతి పర్వదినం సందర్భంగా దాదావు నాలుగున్నర వేల ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ శుక్రవారం తెలిపారు. ఈ బస్సులలో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగ కోసం 4,484 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ఇందులో 626 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఇక ఈ ప్రత్యేక బస్సులలో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన సత్యం శ్రీరంగం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అభినందించారు. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఆరు పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయన్నారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం అద్భుత పథకం అని పేర్కొన్నారు. తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో సీఎం బిజీ బిజీ



● యూపీఎస్సీ చైర్మన్‌తో రేవంత్ భేటీ ● పలువురు కేంద్ర మంత్రులను కలిసిన ముఖ్యమంత్రి
● ఢిల్లీలో రెండోరోజు ముగిసిన సీఎం పర్యటన ● హైదరాబాద్‌కు రాక

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ ముఖ్యమంత్రి బిజీబిజీగా గడువుతున్నారు. ఈరోజు (శుక్రవారం) ఉదయం యూపీపీ ఎస్సీ చైర్మన్ డాక్టర్ మనోజ్ సోనీతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. టీఎస్పీఎస్సీ ప్రక్షాళనకు సహకరించాలని డాక్టర్ మనోజ్‌సోనిని ముఖ్యమంత్రి కోరారు. యూపీఎస్సీ చైర్మన్‌తో జరిగిన చర్చలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పటిష్టపరచడంపై తెలంగాణ సర్కార్ పలు సలహాలు సూచనలు కోరినట్లు తెలుస్తోంది.యూపీపీఎస్సీ చైర్మన్‌తో భేటీ ముగిసిన అనంతరం మరో ఇద్దరు కేంద్ర మంత్రులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు కలిశారు. ఈ క్రమంలోనే కేంద్ర ఆహార ప్రజా పంపిణీ శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమై వేర్వేరు పద్దుల కింద రాష్ట్రానికి రావలసిన రూ.2,000 కోట్ల బకాయిలు విడుదల చేయాలని నేతలు కోరారు.

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ భేటీ**

ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం పర్యటన కొనసాగుతోంది. ఏఐసీసీ నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల సన్నాహక భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్, ఉత్తమ్.. గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌లతో విడివిడిగా భేటీ అయ్యారు. శుక్రవారం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో సమావేశమయ్యారు. రక్షణ శాఖ భూములు, కంటోన్మెంట్ సమస్యలపై చర్చించారు. కాగా, కృష్ణా జలాలపై ఆధారపడి చేపట్టిన పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చే అవకాశం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ ప్రాజెక్టుకు మరో రకంగా సాయం అందిస్తామని పేర్కొంది. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలతో కూడిన రాష్ట్ర బృందానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. పాలమూరురంగారెడ్డికి జాతీయ హోదాతో పాటు వివిధ అనుమతులకు సంబంధించిన రెండు వినతిపత్రాలను రాష్ట్ర బృందం షెకావత్‌కు అందజేసింది. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి.. ప్రస్తుతం దేశంలో సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇచ్చే విషయాన్ని కేంద్రం పరిశీలించడంగానీ, పరిగణనలోకి తీసుకోవడంగానీ లేదు. జాతీయ హోదా అంశాన్ని కేంద్రం పక్కనపెట్టింది.

**కేంద్ర ఆర్థిక మంత్రితో రేవంత్ సమావేశం**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీ కాసేపటి క్రితమే ముగిసింది. ఈ సమావేశం గంట పాటు కొనసాగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.

కేంద్ర నుంచి బీఆర్జీఎఫ్( బ్యాక్వర్డ్ రీజియన్స్ గ్రాంట్ ఫండ్) కింద రావలసిన 1800 కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని ఆర్థిక మంత్రి దృష్టికి సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ తీసుకువచ్చారు. రాష్ట్రానికి తగిన ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా..ఢిల్లీ పర్యటన ముగించుకొని సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్నారు

### నూతన హైకోర్టు నిర్మాణానికి 100 ఎకరాల భూమి కేటాయింపు

## జీవో జారీ చేసిన తెలంగాణ సర్కార్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో నిర్మించబోయే కొత్త హైకోర్టు కోసం 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం తెలంగాణ సర్కార్ జీవో జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం ప్రేమావతి పేట్ , బుద్వేల్ గ్రామం పరిధిలో ఉన్న 100 ఎకరాలను హైకోర్టు ప్రాంగణం కోసం కేటాయిస్తున్నట్లు జీవో నెంబర్ 55లో పేర్కొంది. కిందటి నెలలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు ఎంసీహెచ్‌ఆర్‌డీలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిశారు. ప్రస్తుతం ఉన్న భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో.. కొత్తది నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో కొత్త హైకోర్టు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ లభించింది.

**తెలంగాణ ప్రభుత్వం**
అటవీ శాఖ
**టెండరు ప్రకటన**
**నిట్ నెం. 09/S6/2023** **తేది: 04-01-2024**
సిద్దిపేట జిల్లాలో పనుల కొరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. 1) మర్పడగ నర్సరీలో అదనపు ఇసుక కంచె నిర్మాణం. 2) గజ్వేల్ అర్బన్ పార్క్ కాటేజీలో ఫర్నిచర్ సప్లయ్ 3). గజ్వేల్ అర్బన్ పార్క్ కాటేజీలో ఎయిర్ కండిషన్ల సప్లై మరియు అమర్చుట. టండర్ డాక్యుమెంట్ అమ్మకం మరియు బిడ్ డాక్యుమెంట్ దాఖలు: 05-01-2024 ఉ॥ 10.30 గం॥ల నుండి 11-01-2024న మ॥ 2.30 గం॥ల వరకు. బిడ్ తెరచు తేది: 11-01-2024న సా॥ 3.00 గం॥లకు. చిరునామా: జిల్లా అటవీ అధికారి, సిద్దిపేట (కలెక్టరేట్ కాంప్లెక్స్, సిద్దిపేట), హైదరాబాద్ రోడ్, సిద్దిపేట - 502110 (సంప్రదించవలసిన నెం. 9182977502-టెక్నికల్ ఆఫీసర్)
DIPR.RO.No.2401-DP/CL/Advt/1/2023-24, Dt : 05-01-2024 సం/- జిల్లా అటవీ అధికారి, సిద్దిపేట

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - I (హౌసింగ్)
**సీల్డ్ కొటేషన్స్ ఆహ్వానిస్తూ ప్రకటన నిట్ నెం.01/EE-III(H)/GHMC/2023-24, తేది: 05-01-2024**
**పని పేరు:** GHMC యొక్క వివిధ రెండు BHK ప్రాజెక్టులలో ఏర్పాటు చేయబడిన 20 KVA, 30 KVA, 32 KVA, 62.50 KVA, 63 KVA, 125 KVA (మేక్స్: KIRLOSKAR/KOEL GREEN/KOEL GREEN/KOIL అశోక్ లేలాండ్/మహీంద్రా అండ్ మహీంద్రా) మరియు 500 KVA DG సెట్‌ల మరమ్మతుల కోసం సీల్డ్ కొటేషన్‌ల ఆహ్వానం. **కొటేషన్స్ స్వీకరణకు నోటిఫికేషన్ విడుదల తేది: 06-01-2024 ఉ॥ 10.30 గం॥లకు. కొటేషన్స్ సమర్పించుటకు ఆఖరి తేది: 12-01-2024 మ॥ 3.00 గం॥లకు. సీల్డ్ కవర్ కొటేషన్స్ తెరచు తేది: 12-01-2024 మ॥ 3.30 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం - I (హౌసింగ్), GHMC, 3వ అంతస్తు, మునిసిపల్ బిల్డింగ్, హరి హర కళా భవన్, సికింద్రాబాద్ - 500003, ఈ-మెయిల్ ఐడిee1housinghyd@gmail.com ఇతర వివరములకు http://www.ghmc.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.RO.No.9216-PP/CL/Advt/1/2023-24 , Dt : 05-01-2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (హౌసింగ్ - 1) GHMC

# ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉత్కంఠ





● పాలక పక్షం రెండు స్థానాలకు పోటీ చేస్తుందా! ● ఒక స్థానంపై భారత రాష్ట్ర సమితి పార్టీ గురి
● కాంగ్రెస్‌కు సవాల్‌గా మారిన ఎమ్మెల్సీల ఎన్నిక ● కీలకంగా మారనున్న మజ్లిస్ పాత్ర

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. దీంతో బీఆర్ఎస్ లో ఎమ్మెల్సీ పదవుల కోసం నేతల మధ్య పోటీ నెలకొంది.తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది. గత ఏడాది నవంబర్ లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. స్టేషన్ ఘన్ పూర్, హుజూరాబాద్ అసెంబ్లీ స్థానాల నుండి కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. దీంతో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. దీంతో ఈ రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అనివార్య పరిస్థితులు నెలకొన్నాయి.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 64 స్థానాలు ఉన్నాయి. కాంగ్రెస్ మిత్రపక్షంగా ఉన్న సీపీఐకి ఒక్క స్థానం ఉంది. దీంతో ఈ కూటమి బలం 65 స్థానాలకు చేరింది. భారత రాష్ట్ర సమితి బలం 39 స్థానాలు. భారతీయ జనతా పార్టీ బలం ఎనిమిది స్థానాలు, ఆలిండియా మజ్లిస్ ఎ ఇత్తెహదుల్ ముస్లిమిన్ (ఎంఐఎం) బలం ఏడు. అయితే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ రెండు స్థానాలకు ఈ నెల 29న పోలింగ్ ఉంది. ఒక్క ఎమ్మెల్సీ స్థానం దక్కించుకోవాలంటే కనీసం 41 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఉన్న బలం ఆధారంగా రెండు పార్టీలకు ఒక్కో స్థానం దక్కనుంది. అయితే బీఆర్ఎస్ తరవున కేసీఆర్ కోసం తన ఎమ్మెల్యే స్థానాన్ని త్యాగం చేసిన గంప గోవర్ధన్ రేసులో ముందు వరుసలో ఉన్నారు. మరో వైపు పల్లా రాజేశ్వర్ రెడ్డి కోసం సీటు త్యాగం చేసిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, కడియం శ్రీహరి కోసం సీటు త్యాగం చేసిన తాటికొండ రాజయ్యలు కూడ ఎమ్మెల్సీ స్థానం కోసం పోటీ పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన ఎర్రబెల్లి దయాకర్ రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కూడ ఎమ్మెల్సీ పదవుల్లో పోటీ పడుతున్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ సర్కార్ అధికారంలో ఉన్న సమయంలో గవర్నర్ కోటా కింద కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్ కుమార్ ల పేర్లను కూడ గతంలో కేసీఆర్ సిఫారసు చేశారు. అయితే ఈ ఇద్దరి పేర్లను గవర్నర్ తిరస్కరించారు. దరిమిలా ఈ ఇద్దరిలో ఒక్కరిని ఎమ్మెల్యే కోటా కింద శాసనమండలికి పంపాలనే యోచనలో గులాబీ బాస్ ఉన్నారనే ప్రచారం కూడ లేకపోలేదు. తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలకు కాంగ్రెస్ పోటీ పెడుతుందా, ఒక్క స్థానానికి నామినేషన్ వేస్తుందా అనేది త్వరలోనే తేలనుంది.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో రెండు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ పోటీ పెట్టే అవకాశం ఉండకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణలో అధికారం కోల్పోవడంతో గవర్నర్ కోటా కింద బీఆర్ఎస్ కు రెండు స్థానాలు దక్కవు. మహబూబ్ నగర్ లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, నల్గొండ, వరంగల్ , ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. గెలవడానికి మ్యాజిక్ ఫిగర్ అయిన 41 కి రెండు స్థానాలకు తక్కువగా ప్రధాన ప్రతిపక్షం ఉన్నది. ఆ రెండు ఎమ్మెల్యేల సంఖ్య మజ్లిస్ నుంచి మద్దతు ఉంటుందని బిఆర్ఎస్ ఆశాభావంతో ఉంది.

### జేఎన్‌టీయూ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న

## ఇస్రో చైర్మన్ సోమ్ నాథ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోను విజయాల బాటలో నడిపిస్తున్న ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ సోమ్ నాథ్ ను జేఎన్టీయూ-హైదరాబాద్ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఇవాళ హైదరాబాదులో జేఎన్టీయూ 12వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇస్రో చైర్మన్ సోమ్ నాథ్ కూడా హాజరయ్యారు. జేఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి చేతులమీదుగా డాక్టరేట్ అందుకున్న అనంతరం సోమ్ నాథ్ ప్రసంగించారు. ఓటమి విజయానికి పాఠం వంటిదని అన్నారు. తాను కూడా రాకెట్ డిజైనింగ్ లో అనేక తప్పులు చేశానని, వాటి నుంచే నేర్చుకుని ముందుకెళ్లానని వివరించారు. చంద్రయాన్-3 విజయం యావత్ భారతదేశం గర్వపడేలా చేసిందని చెప్పారు. కాగా, తక్కువ వ్యయంతో ప్రాజెక్టులు చేపట్టడంపై దృష్టి సారించామని, వర్సిటీలతో కలిసి పనిచేయడంపై వీసీతో చర్చించామని డాక్టర్ సోమ్ నాథ్ తెలిపారు.

# ఈనెల 22న ఇంటింటా రామ జపం

● రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట కోసం ఎదురుచూస్తున్న హిందువులు ● హిందూ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించడం దురదృష్టకరం ● వీటన్నిటికీ కారణం కాంగ్రెస్ ● బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి ఈనెల తేదీ 22వ తేదీన ఇంటింటా రామాయణం జరిపించాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జనవరి 22న అయోధ్యలో నిర్మించిన రామమందిరంలో రామ్ లల్లా ప్రాణప్రతిష్ట కార్యక్రమం కోసం యావత్ ప్రపంచంలోని భారతీయులు, హిందువులు వేచిచూస్తున్నారు..కేంద్ర ప్రభుత్వం చొరవ, సమన్వయంతో ప్రపంచంలోనే అద్వితీయమైన, మహత్తరమైన అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం కార్యక్రమం జరుగనుందనీ, ఈ సమయంలో కాంగ్రెస్ సహా తమ భాగస్వామ్యపక్షాలైన ఇండియా కూటమి కుట్రపూరిత రాజకీయాలకు తెరదీశాయన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలను రెచ్చగొట్టి శాంతియుత వాతావరణాన్ని భంగపరుస్తున్నాయనీ, హిందూ వ్యతిరేక శక్తులను ప్రోత్సహిస్తూ భారత వ్యతిరేక సంస్థలకు ఊతమిచ్చేలా పత్రికా ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఒకవేళ కాంగ్రెస్ కు వీటన్నింటితో సంబంధం లేకుంటే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు? దేశ వ్యతిరేక శక్తులు, కాంగ్రెస్ నాయకులు చేసే కుటిలప్రయత్నాలను పూర్తిగా అణచివేసేలా భారత ప్రధాని గొప్ప ప్రకటన ఇచ్చారు. జనవరి 22న దేశ ప్రజలందరూ ప్రతి ఇంటా రామజ్యోతి వెలిగించి దీపావళి జరుపుకోవాలని, ఆలయాలను పరిశుభ్రం చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. తెలంగాణలో సెటిల్ మెంట్ రాజకీయాలకు సహించేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ హెచ్చరిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయాలను ప్రజలు ధ్వంసం చేయక తప్పదు. ఈ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, సీనియర్ నాయకులు చింతా సాంబమూర్తి, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, కట్టా సుధాకర్, టి. కృష్ణ ప్రసాద్, సోలంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**Expression of Interest ("EoI"): For Sale of Energy on Long Term basis (10 Years)**

Vish Wind Infrastrukture LLP **("VWILLP")**, an IPP with a 20.8 MW project at Nallakonda(V), Penukonda(M), Anantapur district, Andhra Pradesh, invites EoI for the sale of renewable energy to traders having an interstate trading licence issued by the Central Electricity Regulatory Commission **("CERC")** for interstate trading of energy for a 10-year period.
The key details of the EoI are as follows:

| Period | Duration | Quantum |
|---|---|---|
| 01.04.2024 - 31.03.2034 | 0000-2400 Hrs | 20.8MW |

| | |
|---|---|
| 01. EOI Submission Address | **Mr. Mahendra Jangid,** Shri Krishna Complex 904, opposite Fun Republic, New Link Road, Andheri (west) 400053, Mumbai. Mobile No. 9987557112 |
| 02. EOI Submission E-Mail ID | Vwillp208@gmail.com |
| 03. Last Date for Bid Submission | 13.01.2024 |
| 04. Date of opening of Price Bid | 22.01.2024 |

1. The delivery point shall be 220/33 kV Shapuram village sub-station.
2. The minimum quantum offered by any bidder shall be 20.8 MW; otherwise, their offer shall be rejected.
3. The bidder shall quote a fixed price offer (in Rs./kWh) at which it is prepared to purchase the energy at the delivery point (Ex-Bus Power Plant) and should be limited to 3 (three) decimal points. All taxes, duties, cess, etc. imposed by the central government, state government, or local bodies as applicable on the date of the opening of the tender inquiry would be on account of the trader. The price or rate quoted should be on a fixed basis only, and there shall be no change during the contractual period of ten years, starting from 01st April 2024.
4. A successful bidder shall be applying for the short- or medium-open access booking as per the latest open access regulations and guidelines in vogue. The successful bidder(s) shall be responsible for off-taking the entire energy produced from the wind farm from the delivery point. VWILLP shall in no way be liable for any other charges beyond the delivery point.
5. The DSM implication would be on the successful bidder.
6. Bidder(s) shall off take the entire generation produced from the wind farm.
7. The transmission charges (POC Injection & Withdrawal charges), transmission losses (POC Injection & Withdrawal losses), State STU Charges & Losses, RLDC/SLDC charges, application/concurrence charges or any other charges covered under Open Access Regulations notified by Central/State Electricity Regulatory Commission (CERC/RERC) and the procedure for Open Access stipulated by the Central/State Transmission Utility (CTU/STU) (as amended up to date) for off-take of energy from the delivery point if applicable shall be borne by the Purchaser/bidder.
8. The bidder must submit an Earnest Money Deposit (EMD) of Rs 1 lac with the bid in the form of demand draft (DD) in favour of Vish Wind Infrastrukture LLP and payable at Mumbai; once the bid is opened, the EMD of the unsuccessful bidder will be returned.
9. VWILLP reserves the right to increase or decrease the quantum mentioned in the above table as per its requirements before placing the LOA or LOU with the successful bidders.
10. VWILLP retains the right to reject any or all bid or to accept any bid in whole or in part, as VWILLP deems necessary, without assigning any reason.

# పార్లమెంట్ బరిపై ఫోకస్



● వ్యూహాత్మకంగా పాలక పక్షం అడుగులు ● పట్టు కోసం పకడ్బందీ వ్యూహం ● మెజార్టీ ఎంపీ స్థానాలపై అధిష్టాన వర్గం ఆరా ● ఆ దిశగానే కొనసాగుతున్న కసరత్తు ● బిజెపి, బిఆర్ఎస్ దూకుడుకు కళ్లెం వేసే దిశగా కసరత్తు ● ముఖ్యమంత్రికి హై కమాండ్ టార్గెట్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గెలువు వ్యూహాలను రచించే దిశగా కాంగ్రెస్ పార్టీ కసరత్తు ప్రారంభించింది. ముఖ్యంగా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలలో భారత రాష్ట్ర సమితి పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తాను చాటింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అనేక నియోజకవర్గాలలో మూడో స్థానంతో సరిపెట్టుకుంది

ఈ పరిణామాలను పాలకపక్షం జీర్ణించుకోలేకపోతున్నది ఒకవైపు భారతీయ జనతా పార్టీ మరోవైపు భారత రాష్ట్ర సమితి పార్టీలను ఢీకొని విజయం సాధించడం అంత సులువు కాదని అభిప్రాయం ఉంది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే మెజార్టీ ఎంపీ సీట్లు తెలంగాణ నుంచి దక్కించుకోవడం అనివార్యం అవుతుంది అందువల్ల ముఖ్యమంత్రి పై అధిష్టాన వర్గం పెద్ద బాధ్యతను ఉంచింది ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం అనేది కత్తి మీద సాము అనే విషయాన్ని కత్తి మీద సాము అనే విషయాన్ని కాంగ్రెస్ శ్రేణులు గుర్తిస్తున్నాయి ఫలితంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను మెప్పించేందుకు బహుముఖ వ్యూహాలకు పదులు పెడుతున్నారు వాటిలో ముఖ్యమైనవి ఆరు గ్యారెంటీల పథకం వాటిని ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు అమలు చేసే దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు పాలనా ప్రక్రియలో వేగాన్ని పెంచారు.తెలంగాణలో గెలిచిన తరువాత కాంగ్రెస్ హైకమాండ్ కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తోంది. ఏపీలో షర్మిల రాకతో తాజాగా మార్గనిర్దేశం చేసింది. కర్ణాటక, తెలంగాణ లో విజయం తరువాత దక్షిణాదిన పట్టు నిలబెట్టుకోవాలని ఆలోచన చేస్తోంది.

అందులో భాగంగా తెలంగాణ నుంచి సోనియా పోటీ చేయటం వలన రెండు తెలుగు రాష్ట్రాలపైన ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలకు హైకమాండ్ నుంచి సమాచారం అందింది.తెలంగాణ నుంచి సోనియా గాంధీ పోటీ చేయాలని కొంత కాలంగా రాష్ట్ర పార్టీ నాయకత్వం కోరుతోంది. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గత నెలలోనే తీర్మానం చేసి, అధిష్ఠానానికి పంపగా, ఆమె సూత్రప్రాయంగా అంగీకరించారు. ఎక్కడ నుంచి పోటీ చేయాలనే విషయంలో మాత్రం కొంత సందిగ్ధత కొనసాగింది. తాజాగా ఈ విషయంలోనూ స్పష్టత వచ్చినట్టు తెలుస్తోంది.

సోనియా ఖమ్మం నుంచి పోటీ చేయనున్నారు.ఈ మేరకు రాష్ట్ర పార్టీ ముఖ్యులకు, పార్టీలో చేరిన వేళ షర్మిలకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి సమాచారం అందినట్టు తెలుస్తోంది. ఖమ్మం నుంచి పోటీ ద్వారా తెలంగాణలోనే కాకుండా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో కూడా సానుకూల ప్రభావం ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సోనియా కార్యాలయం నుంచి రాష్ట్ర నేతలకు సానుకూల సందేశం అందింది.రాష్ట్రం నుంచి పోటీ చేయడానికి ఆమె అంగీకరించారని, అందుకు తగ్గట్టుగా కార్యాచరణను రూపొందించాలని సూచించారని సమాచారం.ఢిల్లీ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో సోనియా పోటీకి సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర నేతలు దృష్టి సారించారు. సోనియా పోటీ కోసం పలు లోక్సభ స్థానాలను పరిశీలించినప్పటికీ చివరకు ఖమ్మం నుంచి రంగంలోకి దించాలనే నిర్ణయానికి వచ్చారు.

ఖమ్మం ఎంపికలో పలు అంశాలు పని చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని ఇతర నియోజక వర్గాలతో పోలిస్తే ఇక్కడ కాంగ్రెస్ చాలా బలంగా ఉంది.

ఎన్నికల సమయంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి, ఆ సభకు సోనియాగాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర నేతలు భావిస్తున్నారు. సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే ఆమె దక్షిణాది నుంచి పోటీ చేయడం ఇది రెండోసారి అవుతుంది. గతంలో 1999లో కర్ణాటకలోని బళ్లారి నుంచి సోనియాగాంధీ పోటీచేసి బీజేపీ నేత సుష్మ స్వరాజ్పై విజయం సాధించారు.

తర్వాత మళ్లీ పాతికేళ్లకు సోనియా దక్షిణాదిలో భాగమైన ఖమ్మం నుంచి పోటీ చేయడానికి సిద్ధం అవుతున్నారు.

ఇందిరాగాంధీ కూడా గతంలో కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి పోటీ చేశారు.1978లో కర్ణాటకలోని చిక్మగళూరు నుంచి పోటీ చేసి గెలిచారు. తర్వాత 1980లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ప్రాంతంలోని మెదక్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. సోనియా ఖమ్మం నుంచి బరిలోకి దిగితే బీజేపీకి స్థానికంగా బలం అంతంతమాత్రంగా ఉండటం,బీఆర్ఎస్ నుంచి ఎవరు పోటీ చేస్తారనే లెక్కలతో ఇప్పుడు ఖమ్మం సీటు ఆసక్తి కరంగా మారుతోంది.

**HARIOM**
హరిఓం పైప్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
CIN: L27100TG2007PLC054564
నమోదిత కార్యాలయం: 3-4-174/12/2, సమర్పన్, 1వ అంతస్తు, స్పెన్సర్స్ లేన్ ప్రక్కనపిల్లర్ నెం. 125, అత్తాపూర్, హైదరాబాద్, తెలంగాణ - 500048,ఇండియా Website: www.hariompipes.com, Email:cs@hariompipes.com, Phone: 040-24016101

**పోస్టల్ బ్యాలెట్ మరియు రిమోట్ ఈ-ఓటింగ్ సమాచార ప్రకటన**

కంపెనీల నిబంధన 20 మరియు 22తో చదివిన కంపెనీల చట్టం, 2013 ("చట్టం")లోని సెక్షన్లు 108 మరియు 110 నిబంధనలకు అనుగుణంగా **హరిఓం పైప్స్ ఇండియా లిమిటెడ్** ("కంపెనీ") సభ్యులకు నోటీసు ఇవ్వబడింది. (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ("మేనేజ్‌మెంట్ రూల్స్") సవరించిన ప్రకారం, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 44, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్" స్టాండర్డ్-2) మరియు సెక్రటేరియల్ సాధారణ సమావేశాలలో ("SS-2"), ఏప్రిల్ 8, 2020, 17/2020 తేదీ ఏప్రిల్ 13, 2020 నాటి సాధారణ సర్క్యులర్ నంబర్. 14/2020తో చదవండి , 2023 కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం (ఇకపై సమిష్టిగా "MCA సర్క్యులర్‌లు"గా సూచిస్తారు) మరియు వర్తించే అన్ని ఇతర చట్టాలు, నియమాలు, సర్క్యులర్‌లు, నిబంధనలు మరియు నోటిఫికేషన్‌లు (ఏదైనా చట్టబద్ధమైన సవరణ(లు)తో సహా) జారీ చేయబడ్డాయి. దాని చట్టం(లు) ప్రస్తుతానికి అమలులో ఉంది), కంపెనీ 2024 జనవరి 05 శుక్రవారం నాడు ఎలక్ట్రానిక్ మోడ్ (ఇ-మెయిల్) ద్వారా సభ్యుల రిజిస్టర్‌లో పేర్లు ఉన్న సభ్యులకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ నోటీసును పంపింది మరియు /లేదా ఎలక్ట్రానిక్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా కంపెనీ సభ్యుల ఆమోదం కోసం డిసెంబర్ 29, 2023 శుక్రవారం ("కట్-ఆఫ్ తేదీ") పని వేళలు ముగిసే సమయానికి కంపెనీ/డిపాజిటరీలు నిర్వహించే లాభదాయకమైన యజమానుల నమోదు అంటే ("రిమోట్ ఈ-ఓటింగ్") మాత్రమే, కింది విషయానికి.-

| Sr.నెం. | రెజొల్యూషన్ రకం | రెజొల్యూషన్ |
|---|---|---|
| 1. | ప్రత్యేక తీర్మానం | కంపెనీ యొక్క నాన్-ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ నుండి నాన్-ఎగ్జిక్యూటివ్ నాన్-ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీ సౌమెన్ బోస్ (DIN: 09608922) హోదాలో మార్పును పరిశీలించడానికి మరియు ఆమోదించడానికి. |

సభ్యులు తమ ఓట్లను ఎలక్ట్రానిక్ పద్ధతిలో మాత్రమే వేయడానికి వీలుగా రిమోట్ ఇ-ఓటింగ్‌ను సులభతరం చేసే ఏజెన్సీగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ("CDSL") సేవలను కంపెనీ నిమగ్నం చేసింది. ఈ-ఓటింగ్ కోసం వివరణాత్మక విధానం పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొనబడింది.

రిమోట్ ఈ-ఓటింగ్ వ్యవధి **జనవరి 07, 2024 ఆదివారం ఉదయం 09:00** గంటలకు (IST) ప్రారంభమవుతుంది మరియు సాయంత్రం **05:00** గంటలకు ముగుస్తుంది. (IST) **సోమవారం, ఫిబ్రవరి 05, 2024** (రెండు రోజులు కలుపుకొని). పైన పేర్కొన్న ఓటింగ్ వ్యవధి ముగిసిన తర్వాత CDSL ద్వారా ఓటింగ్ కోసం రిమోట్ ఈ-ఓటింగ్ సౌకర్యం నిలిపివేయబడుతుంది. కటాఫ్ తేదీ నాటికి సభ్యుల రిజిస్టర్ మరియు/లేదా ప్రయోజనకరమైన యజమానుల రిజిస్టర్‌లో పేర్లు కనిపించే సభ్యులు పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొన్న రిజల్యూషన్‌పై ఓటు వేయడానికి అర్హులు. సభ్యుల ఓటింగ్ హక్కులు కట్-ఆఫ్ తేదీ నాటికి వారి వద్ద ఉన్న పెయిడ్-అప్ ఈక్విటీ షేర్లకు అనులోమానుపాతంలో లెక్కించబడతాయి.

ఇ-మెయిల్ ఐడిల నమోదు ప్రక్రియ:-

కంపెనీ/కంపెనీ యొక్క RTAతో తమ ఇమెయిల్ చిరునామాలను నమోదు చేసుకొని భౌతిక రూపంలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు, అదే రిజిస్టర్డ్‌ను పొందవచ్చు మరియు రిమోట్ ఈ-ఓటింగ్ ద్వారా తమ ఓట్లను వేయవచ్చు మరియు కంపెనీ పోస్టల్ బ్యాలెట్ నోటీసును పొందవచ్చు మరియు / లేదా లాగిన్ చేయవచ్చు రిమోట్ ఈ-ఓటింగ్ కోసం ఆధారాలు, ఈ క్రింది పత్రాల యొక్క స్కాన్ చేసిన కాపీలను ఇ-మెయిల్ ద్వారా కంపెనీ RTA యొక్క ఇ-మెయిల్ చిరునామాకు పంపడం ద్వారా, అనగా. bsshyd@bigshareonline.com లేదా కంపెనీ యొక్క ఈ-మెయిల్ చిరునామా అంటే:cs@hariompioes.com:

a.మీ పేరు, ఫోలియో నంబర్ మరియు పూర్తి చిరునామా, మొబైల్ నంబర్ మరియు నమోదు చేయవలసిన ఈమెయిల్ చిరునామాను పేర్కొంటూ సంతకం చేసిన అభ్యర్థన లేఖ

b. షేర్ సర్టిఫికేట్ యొక్క స్కాన్ చేసిన కాపీ (ముందు మరియు వెనుక), పాన్ కార్డ్ యొక్క స్వీయ ధృవీకరించబడిన స్కాన్ చేసిన కాపీ

C. కంపెనీలో రిజిస్టర్ చేయబడిన సభ్యుని చిరునామాకు మద్దతుగా ఏదైనా పత్రం (ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు గుర్తింపు కార్డ్, పాస్‌పోర్ట్ వంటివి) యొక్క స్వీయ-ధృవీకరించబడిన స్కాన్ చేసిన కాపీ.

డీమెటీరియలైజ్డ్ ఫారమ్‌లో షేర్లను కలిగి ఉన్న సభ్యులు తమ ఈ-మెయిల్ చిరునామాలను సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో అప్‌డేట్ చేయాలని అభ్యర్థించారు.

పోస్టల్ బ్యాలెట్ నోటీసు కాపీ, వివరణాత్మక ప్రకటన మరియు రిమోట్ ఈ-ఓటింగ్ సూచనలు కంపెనీ వెబ్‌సైట్ www.hariompipes.comలో అందుబాటులో ఉన్నాయి మరియు క్రింది లింక్ https://www.harionmpipes.com/postal-ballots.php, బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. (https://www.bigshareonline.com/) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) మరియు BSE లిమిటెడ్ (www.bseindia.com) వెబ్‌సైట్‌లో కూడా ఉన్నాయి. రిమోట్ ఈ-ఓటింగ్‌కు సంబంధించిన వివరాల కోసం, దయచేసి పోస్టల్ బ్యాలెట్ నోటీసును చూడండి.

పోస్టల్ బ్యాలెట్ కోసం స్క్రూటినైజర్‌గా VSSK &అసోసియేట్స్ భాగస్వామి అయిన కంపెనీ సెక్రటరీ వినోద్ సకారామ్ నియమితులయ్యారు.

ఏపోస్టల్ బ్యాలెట్ ఫలితాలు ఫిబ్రవరి 07, 2024 బుధవారం లేదా అంతకు ముందు ప్రకటించబడతాయి మరియు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో ఏకకాలంలో ప్రదర్శించబడతాయి. స్క్రూటినైజర్ యొక్క నివేదికతో పాటు పేర్కొన్న ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ https://www.hariompipes.com/, CDSL www.evotingindia.com వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడతాయి మరియు www.bseindia.com వద్ద మరియు www.nseindia.com. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు కూడా తెలియజేయబడతాయి.

ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్ సౌకర్యంతో అనుసంధానించబడిన అన్ని ఫిర్యాదులను శ్రీ రాకేష్ దల్వి, సీనియర్ మేనేజర్, (CDSL) సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, A వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచర్క్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, NM. జోషి మార్గ్, లోయర్ పారెల్ (ఈస్ట్), ముంబై - 400013 లేదా helpdesk.evoting@cdslindia.comకు ఇమెయిల్ పంపండి లేదా 022-23058542/43కు కాల్ చేయండి లేదా టోల్ ఫ్రీ నెం. 1800 22 55 33022.

**హరిఓం పైప్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్** కొరకు
సం/-
రేఖా సింగ్
కంపెనీ సెక్రటరీ

తేది : 05.01.2024
స్థలం : హైదరాబాద్

ప్రపంచ అత్యున్నత 200 యూనివర్సిటీల జాబితాలో ఒక్క భారతీయ యూనివర్సిటీకి కూడా చోటు దక్కకపోవడం, 700 యూనివర్సిటీల జాబితాలో 22 భారత యూనివర్సిటీలు మాత్రమే ఉన్నాయనే అంశాలు మన భారతీయ ఉన్నత విద్యా సంస్థల విద్యా ప్రమాణాలను వెక్కిరిస్తున్నాయని ఇటీవల "క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ – సస్టేనబులిటీ 2024" విడుదల చేసిన అధ్యయన నివేదిక స్పష్టం చేస్తున్నది. ప్రపంచ అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తున్న యూనివర్సిటీల జాబితాలో యూనివర్సిటీ ఆఫ్ టొరంటోకు ప్రథమ స్థానం, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, యూనివర్సిటీ ఆఫ్ బర్కిలీలకు ద్వితీయ తృతీయ స్థానాలు దక్కాయి. బ్రిటీష్ కొలంబియా(4), ఆక్‌లాండ్(5), ఇంపీరియల్ కాలేజ్ లండన్(6), సిడ్నీ(7), లుండ్(8), మెల్బోర్న్(9), వెస్టర్న్ యూనివర్సిటీ(10)లు తొలి 10 స్థానాల్లో నిలిచాయి. యూనివర్సిటీల ర్యాంకుల నిర్ధారణలో అకడమిక్ రెప్యుటేషన్‌కు 30 శాతం, ఎంప్లాయర్ రెప్యుటేషన్‌కు 15శాతం, అధ్యాపక–విద్యార్థుల నిష్పత్తికి 10 శాతం, సైటేషన్స్ ఫర్ ఫాకల్టీకి 20 శాతం, ఇంటర్నేషనల్ ఫాకల్టీ రేషియోకు 5 శాతం, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ రేషియోకు 5 శాతం, ఇంటర్నేషనల్ రీసెర్చ్ నెట్‌వర్క్‌కు 5 శాతం, ఎంప్లాయిమెంట్ అవుట్‌కమ్‌కు 5 శాతం, సస్టేనబులిటీకి 5 శాతం ప్రాధాన్యాలు ఇవ్వబ

## విశ్వ యూనివర్సిటీల జాబితాలో మనం ఎక్కడ

డ్డాయి. అత్యున్నత ప్రమాణాలు కలిగిన 700 ప్రపంచ యూనివర్సిటీల జాబితాలో 22 భారతీయ యూనివర్సిటీలు మాత్రమే చోటు దక్కించుకోవడం విచారకరం. భారతీయ అత్యుత్తమ యూనివర్సిటీల్లో 220వ ర్యాంకులో యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ, 303వ స్థానంలో ఐఐటీ బాంబే, 344వ స్థానంలో ఐఐటీ మద్రాస్, 349వ స్థానంలో ఐఐటీ ఖరగ్‌పూర్, 387వ స్థానంలో ఐఐటీ రూర్కీ, 426వ స్థానంలో ఐఐటీ ఢిల్లీ, 444వ స్థానంలో బిట్స్ పిలానీ, 449వ స్థానంలో విఐటీ వెల్లూర్, 496వ స్థానంలో అన్నా యూనివర్సిటీ చోటు దక్కించుకున్నాయి. 500 – 600ల మధ్య ఐఐఎస్(505), ఐఐటీ కాన్పూర్(522), జెఎన్‌యూ(545), మణిపాల్ అకాడమీ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్(576), శూలినీ యూనివర్సిటీ(579) లు చోటు దక్కించుకున్నాయి. 600 – 700 మధ్య ర్యాంకులు పొందిన భారతీయ సంస్థల్లో జాదవ్‌పూర్ యూనివర్సిటీ(619),అలీఘడ్ ముస్లిమ్ యూనివర్సిటీ(620), ఎస్‌ఆర్‌ఎం ఇవడనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(629), తాపర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(637), అమిటీ యూనివర్సిటీ(667), ఎల్‌పియూ(672), ఎన్‌ఐటీ రూర్కీ(676), ఐఐటీ వారణాసి(684) సంస్థలు ఉన్నాయి. పర్యావరణ సుస్థిరతతో విఐటీకి తొలి 100 యూనివర్సిటీల జాబితాలో, పర్యావరణ/వాతావరణ విద్యా బోధనలో ఢిల్లీ యూనివర్సిటీకి 16వ స్థానం, గుడ్ గవర్నెన్స్ సూచికలో మణిపాల్(11), ఢిల్లీ యూనివర్సిటీ(167)లకు 200 లోపు ర్యాంకులు దక్కడం కొంత ఊరటను ఇస్తున్నది. క్యూఎస్ ఏసియా ర్యాంకింగ్స్–2024 జాబితాలో 148 భారతీయ, 133 చైనా ఉన్నత విద్యా సంస్థలు చోటు దక్కించుకున్నాయి.

భారత యూనివర్సిటీలు ఉత్తమ ఫలితాలను సాధించడానికి అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ఆధునిక తరగతి గదులు, లాబొరేటరీలు, కాన్ఫరెన్స్ హాల్స్, ఆడిటోరియమ్స్, స్పోర్ట్స్ ఫెసిలిటీస్ కల్పించడంతో పాటు అంతర్జాతీయ విద్యార్థులకు అడ్మిషన్లు, అంతర్జాతీయ అధ్యాపకుల నియామకాలు, పెటెంట్లు పొందే స్థాయి పరిశోధనలు, సైటేషన్స్ ఫర్ ఫాకల్టీలో మెరుగైన ఫలితాలు, అధ్యాపకుల విద్యార్థుల నిష్పత్తి, ఇంటర్‌డిసిప్లెనరీ రీసర్చ్‌కి చోటివ్వడం, పరిశ్రమలతో అనుసంధాన విద్య, హుమన్–సెంట్రిక్ బోధనలు, సస్టేనబులిటీ–ఫోకస్డ్ ఎడ్యుకేషన్, అంతర్జాతీయ యూనివర్సిటీలతో సహకార సమన్వయాలు నెలకొల్పడం లాంటి అంశాల్లో సుస్థిరత సాధించడం ఏకైక మార్గంగా అర్థం చేసుకోవాలి. విద్యార్థుల పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి ఉపయుక్తమైన ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సిసి లాంటి విద్యేతర అంశాలను అందుబాటులోకి తేవాలి.

# రణం - విస్త'రణం

ఇజ్రాయెల్, హమాస్ నడుమ మొదలైన రణం విస్తరణ చెంది ఆ ప్రమాదం ప్రపంచ వ్యాప్తం కావడం శోచనీయం.ఇందుకు ఇరువురి వైపు నుండీ బాధ్యత ఉన్నా,ఇజ్రాయెల్ వైపు నుండి ముప్పాతిక వంతు బాధ్యత ఉంది.ఏమైనా పరిస్థితులు దిగజారడానికి ప్రపంచ దేశాల వాయిస్ ఐక్య రాజ్య సమితి యొక్క వైఫల్యం తో పాటు,అగ్ర రాజ్యాల స్వార్థ బుద్ధి దే ప్రధాన పాత్ర.ఫలితం మాత్రం అందరిదీ.హమాస్ ఇజ్రాయెల్ పై దాడి చేసి వందల మంది పౌరుల్ని బలి తీసుకోగా, ఇజ్రాయెల్ పాలస్తీనా పై యుద్ధం ప్రకటించి ఇప్పటికి ఇరవై వేల మంది కి పైగా పౌరులని పొట్టన పెట్టుకుంది.గాజా లో సగభాగాన్ని ధ్వంసం చేసి,యుద్ధాన్ని ఇంకా కొనసాగిస్తోంది. మానవతా దృక్పథంతో వచ్చే సాయాన్ని కూడా ఆ దేశ పౌరులకు అందనివ్వడం లేదు.భారత్ సహా ఐక్య రాజ్య సమితి దేశాలు యుద్ధాన్ని విరమించమని కోరినా పెడ చెవిన పెడుతోంది.పైగా ఇతర దేశాల్ని ఇందులోకి లాగుతోంది.లెబనాన్ లో దాక్కున్న హమాస్ పెద్ద తలకాయని నేరుగా మట్టుబెట్టడం తో ఆ దేశం ఇజ్రాయెల్ పై గుర్రుగా ఉంది.తాజాగా ఇరాన్ లో రెండు బాంబు పేలుళ్లతో వందమంది పౌరులు మరణించారు.వాటి వెనుక ఐ ఎస్ టెర్రరిస్ట్ సంస్థ హస్తమున్నట్టు ప్రకటించినా,ఇరాన్ అనుమానాలు మాత్రం ఇజ్రాయెల్,అమెరికా వైపు కే పోతున్నాయి.ఈ యుద్ధం పర్యవసానాలు అంతర్జాతీయ వాణిజ్యం పై నేరుగా పడుతోంది.యెమెన్ వేదికగా పనిచేస్తున్న తీవ్రవాదులు సూయేజ్ కాలువ ద్వారా సాగుతోన్న వాణిజ్య నౌకలపై దాడి చెయ్యడం మొదలెట్టాయి.ఫలితంగా ఆ రవాణా మార్గం లో భద్రత పై వెచ్చించే ఖర్చు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతోంది.భారత్ దిగుమతి చేసుకొనే చమురు పై ఆ ప్రభావం పడుతోంది.వాణిజ్య నౌకలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవడం వల్ల కూడా రవాణా ఇబ్బందులతో బాటు, ఆర్థిక నష్టాలు పెరిగాయి.ఇప్పటికీ ఇజ్రాయెల్ వెనక్కి తగ్గకపోవడం,మరింత ముందుకు దూసుకుపోవాలని తహతహ లాడడం ప్రపంచ ఆర్థికాన్ని, శాంతి నీ నష్టపరిచే ప్రక్రియ.భారత్ సహా ప్రభావిత దేశాలు చొరవ తీసుకుని పరిస్థితిని చక్కదిద్దడం అవశ్యం.

**డా.డి వి జి శంకరరావు, మాజీ ఎంపీ**
**విజయనగరం ,9440836931**



# ప్రపంచ వృద్ధికి గణనీయమైన సవాళ్లు

■ యుయన్ ప్రపంచ ఆర్థిక పరిస్థితి పై నివేదిక ■ 2024లో 2.4 శాతానికి ప్రపంచ వృద్ధి తగ్గుతుందని అంచనా ■ అధిక ద్రవ్యోల్బణం తో పేదరిక నిర్మూలనలో వెనకడుగు ■ పెరిగిన ఆర్థిక అనిశ్చితులు, అధిక రుణ భారాలు ■ పెరుగుతున్న వడ్డీ రేట్ల తో సామాన్యుడి జీవితం అయోమయం

**జనక మోహన రావు**
**8247045230**

ఐక్యరాజ్యసమితి వరల్డ్ ఎకనామిక్ సిట్యుయేషన్ అండ్ ప్రాస్పెక్ట్స్ ( డబ్లు ఈ ఎస్ పి) 2024 నివేదికను 04.01.24 నాడు విడుదల చేసింది. ఈ రిపోర్ట్ అంచనా ప్రకారం 2023లో 2.7 శాతం నుండి 2024లో 2.4 శాతానికి ప్రపంచ వృద్ధి తగ్గుతుందని అంచనా వేసింది. సంఘర్షణలు మరింత పెరగడం, అంతర్జాతీయ వాణిజ్యం మందగించడం మరియు పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచ వృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని పేర్కొంది. అంతర్జాతీయ వాణిజ్యం మందగించడం మరియు పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచ వృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని తెలిపింది. ప్రపంచ ద్రవ్యోల్బణం 2023లో అంచనా వేసిన 5.7 శాతం నుండి 2024లో 3.9 శాతానికి మరింత తగ్గుతుందని అంచనా వేయబడింది. అయితే అనేక దేశాల్లో ధరల ఒత్తిళ్లు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి మరియు భౌగోళిక రాజకీయ వైరుధ్యం మరింత పెరగడం దానికి తోడ్పడుతుంది అని అభిప్రాయపడింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నాలుగింట ఒక వంతులో, వార్షిక ద్రవ్యోల్బణం 2024లో 10 శాతానికి మించి ఉంటుందని నివేదిక హైలైట్ చేసింది. జనవరి 2021 నుండి, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో వినియోగదారుల ధరలు క్యుమిలేటివ్గా 21.1 శాతం పెరిగాయి. కోవిడ్–19 రికవరీ తర్వాత సాధించిన ఆర్థిక లాభాలు గణనీయంగా తగ్గాయి. నిరంతర అధిక ద్రవ్యోల్బణం అనేది పేదరిక నిర్మూలనలో పురోగతిని మరింత వెనుకకు నెట్టివేసింది. ముఖ్యంగా ఇది తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన యునైటెడ్ స్టేట్స్ జి.డి.పి వృద్ధిలో 2023లో 2.5 శాతం నుండి 2024లో 1.4 శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. దీనికి కారణం దాని ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వినియోగదారుల వ్యయం, అధిక వడ్డీ రేట్లుగా ఉండవచ్చు. దేశీయ మరియు అంతర్జాతీయ ఎదురుగాలిని ఎదుర్కొంటున్న చైనా, గత ఏడాది 5.3 నుండి 2024లో 4.7 శాతం వృద్ధిని అంచనా వేయడం తో మితమైన మందగమనాన్ని ఎదుర్కొంటుందని అంచనా వేయబడింది. 2024లో రెండు ప్రాంతాలకు 1.2 శాతం వృద్ధి రేటు అంచనా వేయడంతో యూరప్ మరియు జపాన్ కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నాయని తెలిపింది. ఆఫ్రికా వృద్ధి రేటు 2023లో 3.3 శాతం నుంచి 2024లో 3.5కి కొద్దిగా పెరుగుతుందని అంచనా వేసింది. అత్యల్ప అభివృద్ధి చెందిన దేశాలు 2024లో 5 శాతం వృద్ధి చెందుతాయి. అభివృద్ధి చెందిన దేశాలు తక్కువ నిరుద్యోగిత రేటుతో బలమైన రికవరీని చవిచూశాయి. ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్‌లో 3.7 శాతం మరియు 2023లో యూరోపియన్ యూనియన్లో 6 శాతం, నామమాత్రపు వేతనాలు పెరగడం మరియు వేతన అసమానతలను తగ్గించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు మిశ్రమ పురోగతిని చూపుతున్నాయి. చైనా, బ్రెజిల్, టర్కియే మరియు రష్యా వంటి దేశాలు నిరుద్యోగం తగ్గుముఖం పట్టడం, లింగ అంతరాలు మరియు అధిక యువత నిరుద్యోగం కొనసాగుతున్నట్లు నివేదించింది. ప్రపంచవ్యాప్తంగా 2013లో 48.1తో పోలిస్తే 2023లో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం 47.2 శాతానికి తగ్గింది. అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో పెట్టుబడి వృద్ధిలో గుర్తించదగిన మందగమనం ఉంది.

అభివృద్ధి చెందిన దేశాలు గ్రీన్ ఎనర్జీ మరియు డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి స్థిరమైన మరియు సాంకేతికతతో నడిచే రంగాలలో పెట్టుబడులను కొనసాగిస్తున్నప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశాలు మూలధన విమానాలు మరియు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను తగ్గించడం వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఆర్థిక అనిశ్చితులు, అధిక రుణ భారాలు మరియు పెరుగుతున్న వడ్డీ రేట్ల కారణంగా గ్లోబల్ పెట్టుబడి వృద్ధి తక్కువగానే ఉంటుందని అంచనా. ఇంధన రంగంలో, ముఖ్యంగా క్లీన్ ఎనర్జీలో పెట్టుబడి పెరుగుతోంది కానీ 2050 నాటికి నికర–సున్నా–ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవడానికి తగినంత వేగంతో లేదు.ప్రపంచ వాణిజ్య వృద్ధి 2023లో 0.6 శాతానికి బలహీనపడింది. 2024లో 2.4 శాతానికి పుంజుకుంది.వస్తువుల నుండి సేవలకు వినియోగదారుల వ్యయం మారడం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా గొలుసు అంతరాయాలు మరియు మహమ్మారి యొక్క దీర్ఘకాలిక ప్రభావాలు వాణిజ్య వృద్ధికి ఆటంకం కలిగించే కారకాలుగా నివేదిక సూచించింది. ఇంకా కొన్ని దేశాల్లో రక్షణవాద విధానాల వైపు మారడం కూడా వాణిజ్య గతిశీలతను ప్రభావితం చేసింది.

అభివృద్ధి చెందుతున్న దేశాలు అధిక స్థాయి బాహ్య రుణాలు మరియు పెరుగుతున్న వడ్డీ రేట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది అంతర్జాతీయ క్యాపిటల్ మార్కెట్లను కష్టతరం చేస్తుంది.తక్కువ–ఆదాయ దేశాలకు అధికారిక అభివృద్ధి సహాయం మరియు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో క్షీణత ఉంది.రుణ స్థాయిలు పెరగడం మరియు మారుతున్న ప్రపంచ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు రుణ స్థిరత్వం ఒక క్లిష్టమైన సవాలుగా ఉద్భవించింది. గ్లోబల్ వడ్డీ రేట్ల పెరుగుదల, ఫెడరల్ రిజర్వ్ మరియు యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వంటి సెంట్రల్ బ్యాంకులు ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసిన పర్యవసానంగా, ముఖ్యంగా విదేశీ కరెన్సీ–డినామినేటెడ్ అప్పులు ఉన్న దేశాలకు రుణ సేవల ఖర్చులు పెరిగాయి. ఫలితంగా అనేక దేశాలు రుణ పునర్వ్యవస్థీకరణ అవసరంతో పోరాడుతున్నాయి. 2023 తీవ్రమైన వాతావరణ పరిస్థితి మరింత దిగజారింది. 1880 నుండి రికార్డు స్థాయిలో వేడిగా ఉండే వేసవితో సహా ప్రపంచ వ్యాప్తంగా వినాశకరమైన అడవి మంటలు, వరదలు మరియు కరువులకు దారితీసింది. ఈ సంఘటనలు మౌలిక సదుపాయాలు, వ్యవసాయం మరియు జీవనోపాధికి నష్టం వంటి ప్రత్యక్ష ఆర్థిక ప్రభావాలను కలిగి ఉంటాయి. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన నష్టాలు వస్తాయని అధ్యయనాలు అంచనా వేస్తున్నాయి. ఉదాహరణకు, కొన్ని అంచనాలు 2100 నాటికి గ్లోబల్ జిడిపి లో 10 శాతం సంభావ్య తగ్గింపును సూచిస్తున్నాయి. గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించకుండా ఉంటే 2100 నాటికి సగటు ప్రపంచ ఆదాయాలు 23 శాతం తక్కువగా ఉండవచ్చని ఇతర అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది ముఖ్యంగా వాతావరణ చర్య, స్థిరమైన ఆర్థిక అభివృద్ధి మరియు తక్కువ మరియు మధ్య–ఆదాయ దేశాల రుణ స్థిరత్వ సవాళ్లను పరిష్కరించడం వంటి రంగాలలో బలోపేతం చేయబడిన ప్రపంచ సహకారం యొక్క అవసరాన్ని నొక్కి చెబుతుంది. వీటి సాధనకు మెరుగైన ప్రపంచ సహకారం అవసరం.

# రాజ్యాంగాన్ని రక్షించాల్సింది ఎవరు?



■ వ్యవస్థలపై సన్నగిల్లుతున్న నమ్మకాలు, విశ్వాసాలు ■ ప్రపంచ వ్యాప్తంగా జరిగిన అనేక కుంభకోణాలను వెలికి తీసింది ఎవరు? ■ పత్రికలలో వచ్చిన వార్తలను" నమ్మవలసిన అవసరం లేదా? ■ మరి నిజనిర్ధారణ జరపాల్సిన బాధ్యత ఎవరిది? ■ రాజ్యాంగ విలువలను కాపాడవలసిన బాధ్యత సుప్రీంకోర్టుదే

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**

ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై చంద్రచూడ్ 2022 నవంబర్లో అత్యున్నత న్యాయస్థాన అధిపతిగా బాధ్యతలు చేపట్టారు. అప్పుడు ప్రజలందరూ న్యాయవ్యవస్థ ప్రజల పక్షాన నిలబడుతుంది అని భావించారు. ఆయన రాజ్యాంగ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు అన్న ఆశ కలిగింది. కానీ ఇప్పుడు ఆ నమ్మకాలు, విశ్వాసాలు, ఆశలు క్రమంగా సన్నగిల్లుతున్నాయి.

అందుకు కారణం.. ఇటీవల వరుసగా జరుగుతున్న పరిణామాలే తార్కాణం. ముఖ్యంగా ఆదాని కేసు విషయంలో ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న సుప్రీంకోర్టు బెంచ్ ఇచ్చిన తీర్పు,"దొంగకు తాళం చెవి ఇచ్చినట్లు" గా కనపడుతుంది.గత ఏడాదికి పైగా ప్రధాన న్యాయమూర్తి వ్యవహార సరిళి,వైఖరిలో స్పష్టమైన మార్పు కనపడుతుంది.ఏదో టెన్షన్ ఆయన మొఖంలో స్పష్టంగా కనపడుతుంది.

గతంలో వివిధ కేసుల విచారణ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు, ప్రజల్లో ఎన్నో ఆశలు రేకెత్తించాయి.కానీ,అదాన్ని గ్రూపు మీద సెబీ దర్యాప్తు అస్తవ్యస్తంగా ఉన్న సందర్భంలో సుప్రీంకోర్టు చెప్పిన తీర్పు ప్రజాస్వామిక వాదులకు తీవ్ర నిరాశ కలిగించింది.అదానీ వ్యవహారంలో దర్యాప్తునకు మూడోసారి చంద్రచూడు తో కూడిన బెంచ్ మరో మూడు నెలలు గడువు ఇవ్వటం ఆశ్చర్యాన్ని కలిగించింది.సెబీ చేసిన జిమ్మిక్కులకు ఆమోదం ముద్ర వేసినట్లయింది.అదానీ వ్యవహారంలో ప్రభుత్వ ప్రయోజనాలు, ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రయోజనాలు, ఆశ్రిత పక్షపాత ధోరణితో ఉన్న సందర్భంలో ఇలాంటి తీర్పులు వెలువడటం ప్రజలకు ఆందోళన కలిగిస్తుంది. అదాని వ్యవహారంలో సెబీని 2023ఆగస్టు14 కల్లా నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.ఆ తర్వాత ఈ గడువును 2023 నవంబర్ 8 దాకా పొడిగించారు.తిరిగి బుధవారం ఈ కేసులో మరోసారి కూడా 3 నెలలు పొడిగించి దర్యాప్తును పూర్తి చేయాలని సుప్రీం కోర్టు కోరింది.ఇన్నాళ్ల నుంచి నిజం నిగ్గు తేల్చ లేని సెబీ మరో మూడు నెలల్లో ఆ పని చేయగలుగుతుందా? అంటే నమ్మటం కష్టమే.బహుశా సుప్రీంకోర్టుకు ఆ నమ్మకం ఉంటే ఉండవచ్చునేమో గానీ,కోర్టు ప్రొసీడింగ్ లను పరిశీలించి చూస్తున్న ప్రజలకు మాత్రం ఆ నమ్మకం కలగటం లేదు.

అమెరికాలోని హిండెన్ బర్గ్ పరిశోధనా సంస్థ, గత సంవత్సరం జనవరిలో అదాన్ని అవకతవకలను బయటపెట్టిన తర్వాత, అనేకమంది రాజకీయ నాయకులు సామాజిక కార్యకర్తలు అతని వ్యవహారంపై సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్తే న్యాయమూర్తుల పర్యవేక్షణలో విచారణ జరిగితే అసలు నిజాలు బయటకు వస్తాయి, దోషులకు శిక్షపడుతుంది అని ప్రజలంతా న్యాయస్థానంపై ఆశతో నిబ్బరంగా భరోసాతో ఉన్నారు. కానీ, దానికి భిన్నంగా దర్యాప్తు బాధ్యతను తిరిగి ఆదానితో కుమ్మక్కైన సెబీకే అప్పగించినప్పుడే సుప్రీంకోర్టు ఉద్దేశం పై ప్రజలకు అనేక అనుమానాలు చూచాయిగా తలెత్తాయి. దానికితోడు బుధవారం నాడు సుప్రీంకోర్టు సెబీకి మరో మూడు నెలలు గడువిచ్చిన తర్వాత ఆ అనుమానం మరింతగా బలపడింది.

పైగా "నిజం నిగ్గు తేలింది" అని అదాని గ్రూప్ నిర్భయంగా బోరవిడుచుకుని ధీమాగా ప్రకటించటం కూడా మరో సారి ఆ అనుమానం తిరిగి బలపడింది. పైగా అదానీ గ్రూపు ఆర్థిక అవకతవక విషయంలో ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ గానీ సీబీఐ విచారణ గానీ ఏర్పాటు చేయవలసిన అవసరం లేదు అని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నాయకత్వంలోని బేంచీ తీర్పు చెప్పడం ఇంకా విస్మయానికి గురిచేసింది.ఈ విషయంలో న్యాయం జరగదేమో అనే గుబులు ప్రజలకు కలిగింది.

2023 జనవరి 24న హిండెన్ బర్గ్ అనే సంస్థ,అదానీ చేస్తున్న మోసాన్ని బట్టబయలు చేసిన తర్వాత కూడా అనేక పరిణామాలు జరిగాయి. వీటిని సుప్రీంకోర్టు ఎంతమాత్రం పరిగణలోకి తీసుకులేదు. సుప్రీంకోర్టు చేసిందల్లా 2023 మార్చి 2న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఏ.ఎం. సప్రే నాయకత్వంలో ఐదుగురు సభ్యులు గల నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తుకు ఆదేశించడమే.

ఈ బృందం మే19న నివేదిక సమర్పించింది. అందులో అదానీ గ్రూపు విషయంలో విదేశాల్లో ఏర్పాటు చేసిన కంపెనీలలో ఎవరు ప్రయోజనం పొందారు అన్నది ఇప్పటికీ తేల్చకుండా వివరాలు గుప్తంగా దాచి ఉంచింది. పైగా అదానీ నిర్దోషి అని సెబీ తేల్చి చెప్పడాన్ని సుప్రీంకోర్టు బలపరిచింది. బహు కోటీశ్వరుడు జార్జ్ సోరోస్ ఏర్పాటు చేసిన ఓ.ఆర్.సీ.పీ. వెల్లడించిన నివేదిక ఆధారంగా సెబీని అనుమానించ వలసిన పని లేదు అని కూడా చంద్రచూడ్ బేంచి తీర్పు చెప్పడం మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.పైగా పత్రికలలో, మీడియాలో వచ్చిన వార్తలను,వార్తా కథతనాలను నమ్మవలసిన అవసరం లేదు అని కూడా వ్యాఖ్యానించింది. అంటే దాని అర్థం ఏమిటి? ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన అనేక కుంభకోణాలను వెలికి తీసింది ఎవరు?ఈ పత్రికలు, మీడియాలే కదా? అవన్నీ బూటకమా?

ఒకవేళ "పత్రికలలో వచ్చిన వార్తలను" నమ్మవలసిన అవసరం లేదనుకున్నట్లైతే నిజం ఏమిటో తెలుసుకోవాల్సిన బాధ్యత సుప్రీంకోర్టు కాక మరెవరో ఏలా నిర్ధారిస్తారు? ఈ సుప్రీంకోర్ట్ తీర్పును సంపూర్ణంగా అర్థం చేసుకోవాలంటే గత సోమవారం సుప్రసిద్ధ వార్తా సంస్థ పీ.టీ.ఐ.కి ఇచ్చిన సుదీర్ఘ ఇంటర్వ్యూలో జెస్టిస్ చంద్రచూడ్ చెప్పిన మాటల్లో అంతర్థాన్ని మనం గమనించాలి."న్యాయమూర్తులు రాజ్యాంగం, చట్టం ఆధారంగా తీర్పులు చెప్తారు". అని చెప్పారు.కానీ,ఆచరణలో నిజంగా అలా జరుగుతుందా!?.

జమ్మూ–కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించే 370 అధికరణాన్ని2019 ఆగస్టు 5న బీజేపీ ప్రభుత్వం రద్దు చేసింది.ఆ విషయం సుప్రీంకోర్టు పరిశీలనకు వెళ్ళింది.రాజ్యాంగ విలువలను కాపాడవలసిన బాధ్యత సుప్రీంకోర్టు మీద ఉంది.న్యాయస్థానం 370 అధికరణాన్ని రద్దు చేయడానికి సమర్థించింది.ఈ తీర్పు చెప్పటానికి న్యాయస్థానం ?అనుసరించిన విధానం సరిగ్గా ఉందా?

370 అధికరణానికి చెప్పిన వక్ర భాష్యాన్ని సుప్రీం కోర్టు ఆమోదించలేదు. కానీ ,అంతిమ నిర్ణయానికి మాత్రం ఆమోదం ముద్ర వేసింది."ఈ తీర్పు మీద అనేక విమర్శలు వచ్చాయి.అయినా మేము వాటిని పట్టించుకోదలచుకోలేదు" అని చంద్రచూడ్ చెప్పటం ఆయన వ్యక్తిత్వ నిబద్ధత మీద గురి ఉన్న వారిని నిర్ధాంత పోయేటట్టు చేసింది.

జమ్మూ –కాశ్మీర్ కు ఆ స్వయం ప్రతిపత్తి లేకుండా చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందో, లేదో,అని మాత్రం సుప్రీంకోర్టు తేల్చి చెప్పలేదు. గత పదేళ్ళకాలంలో చంద్రచూడ్ కంటే ముందు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన బోబ్డే,ఎన్.వీ.రమణ,రంజన్ గొగోయ్, దీపక్ మిశ్రా లాంటి వారి వ్యవహార సరళి మీద అనేక అనుమానాలు రేకెత్తాయి. ఈ న్యాయమూర్తులు రాజ్యాంగం,చట్టం ఆధారంగా కాకుండా మోడీ ప్రభుత్వాన్ని కనుకూలంగా తీర్పులు చెబుతున్నారు అన్న విమర్శలు గతంలో వచ్చాయి. ఈ నేపథ్యంలో చంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తి కావడం ఓ కాంతిరేఖగా ప్రజలు భావించారు. కానీ అదానీ విషయంలో ఆయనతో కుమ్మక్కైన సెబీని సమర్థించడం వల్ల చంద్రచూడ్ చెప్పే ఆదర్శలకు, ఆచరణకు మధ్య పొంతన కనపడటం లేదు.

సాధారణంగా సుప్రీంకోర్టు కొన్ని ప్రజా ప్రయోజన కేసుల్లో ఎవరి నుండీ ఫిర్యాదులు రాకపోయినా, స్వయంగా విచక్షణతో చేపట్టే కేసులు చాలానే ఉంటాయి.కానీ ఆ విషయాన్నీ చంద్రచూడ్ పట్టించుకోలేదు.ఎన్నికల కమిషనర్ గా ఎవరిని నియమించాలన్న విషయంలో చాలా కాలంగా అనుసరిస్తూ వస్తున్న విధానం అంటూ ఒకటుంది.ఆఎంపిక కమిటీలో ప్రధాన న్యాయమూర్తి ఉండడం అనేది ఒక సాంప్రదాయం.చంద్రచూడ్ హయాంలోనే ఈ అంశాన్ని ఆయన పునరుద్ధాటించారు కూడా .కానీ మోదీ ప్రభుత్వం ప్రతిపక్షాలను పార్లమెంటు నుంచి సస్పెండ్ చేసి, ఎన్నికల కమిషన్ నియామకంలో ప్రధాన న్యాయమూర్తి పాత్ర లేకుండా బిల్లును రూపొందిస్తే దానిని పార్లమెంట్ ఆమోదించింది.ఈ విషయంలో కూడా జస్టిస్ చంద్రచూడ్ పెదవి విప్పలేదు.

ఇదే విషయంలో గత మార్చి నెలలో ప్రధాన న్యాయమూర్తి ఉండవలసిందే నని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది కూడా.అయినా ఈఅభిప్రాయాన్ని మోడీ ప్రభుత్వంఎంతమాత్రం లక్ష్యపెట్టలేదు.అయినా చంద్రచూడ్ ఈ విషయంలో మౌనం ప్రదర్శించాడు. వాస్తవానికి ఈ విషయంలో సుప్రీంకోర్టే స్వయంగా ఈకేసును చేపట్టాల్సిన బాధ్యతను నిర్వర్తించలేదు.

అలాగే, ఢిల్లీ ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి పై సుప్రీంకోర్టు రాజ్యాంగధర్మాసనం ఇచ్చిన తీర్పును కూడా కేంద్ర ప్రభుత్వం లక్ష్యపెట్టకుండా గత డిసెంబర్ లో ముఖ్యమంత్రి అధికారాలకు నష్టం కలిగేలా లెఫ్టినెంట్ గవర్నర్ కు అధికారాలను పెంచేలా చట్టం చేసినా సుప్రీంకోర్టు అసలు పట్టించుకోలేదు.మోదీ ప్రభుత్వ హయాంలో ఇలా రాజ్యాంగ ఉల్లంఘనలు వరుసపెట్టి జరుగుతూ ఉన్నా సుప్రీంకోర్టు మౌనంగా ఉండటం సరైనదేనా!?

న్యాయమూర్తుల నియామకంవిషయంలో కొలీజియం విషయంలో తలెత్తిన వివాదాలు అందరికీ తెలిసిందే.పార్లమెంట్లో బలం ఉంటే ఎలాంటి చట్టాలు చేసినా? ప్రతిపక్షాలను సభనుండి గెంటి వేసి చర్చలు జరపకుండా రాజ్యంగ చట్టలలో,పేర్లనను మార్చటంలో ఏకపక్షంగా నిర్ణయాలను ప్రభుత్వం తీసుకోవడం ఎంత వరకు రాజ్యాంగ సమ్మతమో ఎవరు తేల్చాలి?రాజ్యంగ స్ఫూర్తిని పరిరక్షించే బాధ్యత నుండి సుప్రీంకోర్టు తనకుతాను తప్పుకోవడం తాను కూరచున్న కొమ్మను తానే నర్కోవడంకాదా? ఏమో సుప్రీంకోర్టు ఉనికిని, స్వయం ప్రతిపత్తిని కాలమే నిర్ణయించాలి?

## ఎంపి కేశినేని రూటు ఎటు?

టీడీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థిగా తనను తప్పించారని సోషల్ మీడియా వేదికగా క్లారిటీ ఇచ్చిన సిట్టింగ్ ఎంపీ కేశినేని నాని నెక్స్ట్ స్టెప్ ఏంటన్న చర్చ మొదలైపోయింది. ఎప్పుడూ కేశినేని రాజకీయమే చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. పార్టీ ఏదైనా ఆయన రూటే సెపరేట్. అందుకే జిల్లా పార్టీలో ఆయన మిత్రుల కంటే ప్రత్యర్థులే ఎక్కువ ఉంటారు. 2009లో టీడీపీలో చేరారు. 2014, 2019లో విజయవాడ ఎంపీగా రెండుసార్లు టీడీపీ తరఫున విజయం సాధించారు. ఆయన ముక్కుసూటిగా మాట్లాడటంతోపాటు దూకుడు రాజకీయాలు ప్రత్యర్థులకు ఇబ్బందిగా మారుతుంటాయి. మూడోసారి ఎంపీగా పోటీకి సిద్ధమవుతున్న టైంలో టీడీపీ కేశినేని నానికి షాక్ ఇచ్చింది. ఆ స్థానంలో వేరే వ్యక్తికి చోటు ఇస్తామని మీరు జోక్యం చేసుకోవద్దని తేల్చి చెప్పేసింది. ప్రస్తుతానికి ఈ విషయంలో అధినేత ఆదేశాలను పాటిస్తానని సోషల్ మీడియాలో ప్రకటించిన నాని ఎంత వరకు సైలెంట్‌గా ఉండగలరు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. విజయవాడ ఎంపీ అభ్యర్థిగా నానికి ఛాన్స్ ఇవ్వడం లేదని క్లారిటీ వచ్చేసింది. సోషల్ మీడియాలో ఆయన పెట్టిన పోస్టు కూడా చాలా వ్యంగ్యంగా ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య
విజయవాడ
శనివారం
6 జనవరి 2024


## వీవీప్యాట్లపై అనుమానాలు అక్కర్లే

### వాటిని కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రవేశపెట్టింది



డిల్లీ: వీవీప్యాట్లపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యక్తం చేసిన ఆందోళనను కేంద్ర ఎన్నికల సంఘం తోసివుచ్చింది. జైరాం లేవనెత్తిన అనుమానాల్లో మరింత స్పష్టత ఇవ్వాల్సిన అంశాలేవీ లేవని పేర్కొంది. వీటికి తోడు వీవీప్యాట్ స్లిప్లను 2013లో కాంగ్రెస్ నేతృాఎత్వంలోని ప్రభుత్వమే ప్రవేశ పెట్టిందని గుర్తుచేసింది. ఎన్నికల్లో ఈవీఎంల వినియోగంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నేత జైరాం రమేశ్కు ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ శర్మ లేఖ రాశారు. ఎన్నికల నిర్వహణ నియమావళి 1961లోని 49ఏ, 49ఎం నిబంధనల కింద వీవీప్యాట్లు, పేపర్ స్లిప్లను ఆగస్టు 14, 2013లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రవేశ పెట్టిందని అందులో పేర్కొన్నారు. ఈవీఎంల వినియోగంపై ఉన్న అనుమానాలను నివృాఎత్తి చేసేలా అందుబాటులో ఉంచిన తరచూ అడిగే ప్రశ్నలు మరింత స్పష్టతనిస్తాయన్నారు. ఈవీఎంల పనితీరుపై అనేక అనుమానాలున్నాయని విపక్ష కూటమి ఇండియా (గ్రా) ఆరోపిస్తోన్న విషయం తెలిసిందే. వీవీప్యాట్ స్లిప్లను ఓటర్లకు అందించాలని, ఆ తర్వాత వాటిని 100శాతం లెక్కించాలని డిమాండు చేస్తోంది. దిల్లీలో ఇటీవల జరిగిన కూటమి సమావేశంలోనూ ఇదే అంశంపై ఓ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ అంశాలను ఎన్నికల సంఘం దృాఎష్టికి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ఇండియా కూటమి బృాఎందానికి అపాయింట్మెంట్ ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ కేంద్ర ఎన్నికల సంఘానికి డిసెంబర్ 30న లేఖ రాశారు. దీనికి ఈసీ ఈ విధంగా బదులిచ్చింది.

# జప్తు చేసిన దానికి వడ్డీ ఎలా వస్తుంది?



- భారతీ సిమెంట్స్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ
- జగన్ అక్రమాస్తుల కేసులో ఎఫ్డీలపై తెలంగాణ హైకోర్టు తీర్పు
- ఆ తీర్పును తప్పుబట్టిన సుప్రీంకోర్టు
- తీర్పును పునఃపరిశీలించాలని హైకోర్టుకు సూచన

దిల్లీ: సుప్రీంకోర్టులో భారతీ సిమెంట్స్కు ఎదురుదెబ్బ తగిలింది. జగన్ అక్రమాస్తుల కేసులో భారతీ సిమెంట్స్ ఎఫ్డీలపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తప్పుబట్టింది. భారతీ సిమెంట్స్కు చెందిన రూ.150 కోట్ల ఎఫ్డీ మొత్తాన్ని విడుదల చేయాలని ఈడీని ఆదేశిస్తూ గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. భారతీ సిమెంట్స్ ఎఫ్డీల స్థానంలో బ్యాంకు గ్యారంటీలు తీసుకొని ఎఫ్డీలను విడుదల చేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును ఈడీ.. సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. పిటిషన్పై విచారణ సందర్భంగా జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా నేతృాఎత్వంలోని ధర్మాసనం ఈడీ వాదనలతో ఏకీభవించింది. గతంలో ఇచ్చిన తీర్పును వునఃపరిశీలించాలని హైకోర్టుకు.. సర్వోన్నత న్యాయస్థానం సూచించింది.

అయితే, బ్యాంకు గ్యారంటీలు తీసుకున్నాక కూడా ఎఫ్డీలను జప్తు చేశారని భారతీ సిమెంట్స్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృాఎష్టికి తెచ్చారు. కనీసం ఎఫ్డీలపైన వచ్చిన వడ్డీనైనా విడుదల చేయాలంటూ భారతీ సిమెంట్స్ మరో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ను కూడా సుప్రీం ధర్మాసనం తోసివుచ్చింది. ఎఫ్డీలు విడుదల చేయాలన్న హైకోర్టు తీర్పునే వునఃపరిశీలించాలని సూచించినప్పుడు.. జప్తు చేసిన దానికి వడ్డీ ఎలా వస్తుందని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై విచారణ ముగించి నట్లు వెల్లడించింది. అభ్యంతరాలు ఉంటే హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

# హిందూ మహా సముద్రంలో మరో నౌక హైజాక్

### 15 మంది భారతీయ సిబ్బందితో హైజాకింగ్ గురించి యూకే మారిటైమ్ ఏజెన్సీకి నౌక సందేశం



సోమాలియా: హిందూ మహా సముద్రంలో మరో నౌక హైజాక్కు గురైంది. సోమాలియా తీరం లో ఈ ఘటన చోటుచేసుకుంది. లైబీరియా జెండాతో ఉన్న ఈ నౌకలో దాదావు 15 మంది భారతీయ సిబ్బంది ఉన్నట్లు అధికారులను ఉటంకిస్తూ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటన గురించి సమాచారం అందిన వెంటనే భారత నౌకాదళం స్పందించింది. ఈ హైజాకింగ్ గురించి యూకే మారిటైమ్ ఏజెన్సీ కి నౌక సందేశం పంపింది. గురువారం సాయంత్రం గుర్తుతెలియని సాయుధులు నౌకలోకి అక్రమంగా ప్రవేశించారని అందులో పేర్కొంది. వెంటనే స్పందించిన భారత నౌకాదళం.. నౌక గమనాన్ని సునిశితంగా పరిశీలిస్తోంది. సముద్రతీర గస్తీ కోసం కేటాయించిన ఐఎన్ఎస్ చెన్నైను రంగంలోకి దించింది. దీంతోపాటు ఎయిర్క్రాఫ్ట్ను పంపింది. ప్రస్తుతం నౌకలోని సిబ్బందితో కమ్యూనికేషన్ ఏర్పడిందని అధికారులు తెలిపారు. వారు సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం వేళ ఎర్ర సముద్రం లో నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో హిందూ మహాసముద్రంలో ఈ ఘటనలు పెరుగుతున్నాయి. కొద్దిరోజుల క్రితం భారత్ కు వస్తున్న ఓ వాణిజ్య నౌక పై గుజరాత్ తీరంలో డ్రోన్ దాడి జరిగింది. సమాచారమందుకున్న భారత నేవీ.. వెంటనే ఐసీజీఎస్ విక్రమ్ను రంగంలోకి దించి సహాయక చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రమాదం నుంచి నౌకలోని 20 మంది భారతీయులు సహా సిబ్బంది అంతా సురక్షితంగా బయటపడ్డారని భారత నౌకాదళం వెల్లడించింది.

# దక్షిణ కొరియా ద్వీపం దిశగా కిమ్ సైన్యం కాల్పులు..!



- ఉత్తరకొరియా భారీ కవ్వింపు చర్యలు
- వందల సంఖ్యలో శతఘ్ని గుండ్లను పేల్పులు

యొన్పియోంగ్ : ఉత్తర కొరియా భారీ కవ్వింవు చర్యకు పాల్పడింది. ఈ సారి ఏకంగా దక్షిణ కొరియా ద్వీపమైన యొన్పియోంగ్పై వందల సంఖ్యలో శతఘ్ని గుండ్లను పేల్చింది. ఈ విషయాన్ని దక్షిణకొరియా సైనిక వర్గాలు ధ్రువీకరించాయి. ఆ ద్వీపంలోని ప్రజలు తక్షణమే ఖాళీ చేయాలని హెచ్చరికలు జారీ చేశాయి. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల మధ్యలో ఉత్తర కొరియా దాదావు 200 శతఘ్ని గుండ్లను ఈ ద్వీపం దిశగా పేల్చింది. కాకపోతే.. అవి దక్షిణ కొరియా భూభాగానికి చేరలేదు. మధ్యలోనే సముద్రంలోని బఫర్ జోన్లో పడిపోయాయి. దీనిపై దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్స్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు తమ దేశ పౌరులు, సైనిక సిబ్బందికి ఎటువంటి హాని జరగలేదన్నారు. ఉత్తర కొరియా చర్యలు ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరతకు ముప్పుగా మారాయన్నారు. 2010లో ఉత్తరకొరియా ఈ ద్వీపంపై జరిపిన కాల్పుల్లో నలుగురు చనిపోయారు. అంతేకాదు రెండేళ్లుగా క్షిపణి పరీక్షలు చేస్తూ సియోల్ను కవ్విస్తోంది. వీటిల్లో కొన్నింటి శకలాలు ద.కొరియా సముద్ర జలాల్లో పడ్డాయి. అమెరికా, దక్షిణ కొరియా దేశాలు కవ్విస్తే.. వాటిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉండాలని నూతన సంవత్సరం సందర్భంగా ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఇటీవలే సైన్యానికి పిలువునిచ్చారు. ఇక నుంచి ద.కొరియాతో ఎటువంటి సయోధ్య, వునరేకీకరణ ప్రయత్నాలు ఉండవని తేల్చేశారు. ముఖ్యంగా అమెరికా వైవు నుంచి వచ్చే ముప్పును కాచుకొని ఉండాలని ఆయన సూచించారు. వాషింగ్టన్, సియోల్ సైనిక ఘర్షణకు ప్రయత్నిస్తే.. మా వద్ద ఉన్న అణ్వాయుధాలు కూడా వాడటానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఇది జరిగిన కొన్ని రోజుల్లోనే కిమ్ చిన్న కుమార్తే తదుపరి వారసురాలిగా నియమితులయ్యే అవకాశముందని దక్షిణ కొరియా నిఘా సంస్థ గురువారం వెల్లడించింది.

# నూతన ప్రభుత్వంలో డబ్ల్యూటీఐటీసికి సముచిత ప్రాధాన్యం



- చైర్మన్ సందీప్ మఖ్తల సూచనలు స్వీకరిస్తాం
- డబ్ల్యూటీఐటీసి అరైవల్ సమిట్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజా ప్రభుత్వం ఎజెండాతో ముందుకు సాగుతున్న తమ పాలనలో వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ (డబ్ల్యూటీఐటీసీ) మరియు తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టీటా) లకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. టీహబ్ వేదికగా నేడు జరిగిన అరైవల్ సమిట్కు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేపథ్యంతో పాటుగా రాష్ట్రంలో ఐటీ పరిశ్రమ అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించిన సందీప్ మఖ్తలను అభినందిస్తూ ఆయన సూచనలను నూతన ప్రభుత్వంలోనూ స్వీకరిస్తామనివెల్లడించారు. దేశంలో హైదరాబాద్ నంబర్ వన్ స్థాయికి ఎదిగేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఏడాది ఆరంభంలోని మొదటి శుక్రవారాన్ని అరైవల్ సమిట్ పేరుతో డబ్ల్యూటీఐటీసీ టీటా సంయుక్తంగా నిర్వహిస్తోంది. 2024 అరైవల్ సమిట్ నేడు టీహబ్ వేదికగా చేపట్టగా రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయనకు డబ్ల్యూటీఐటీసీ చైర్మన్ సందీప్ మఖ్తల ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐటీ మంత్రి మాట్లాడుతూ, టీటాతో ఎప్పటి నుంచి అనుబంధం ఉందని తెలిపారు. టీటా నిర్వహించిన బోనాల జాతరలో పాల్గొన్నానని గుర్తుచేసుకున్నారు. తన స్వగ్రామమైన ధన్వాడను 100% డిజిటల్ గ్రామంగా టీటా తీర్చిదిద్దిందని ఐటీ మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి హైదరాబాద్ ఐటీ పరిశ్రమ అభివృాఎద్ధి వరకూ సందీప్ మఖ్తల కీలక పాత్ర పోషించారని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రశంసించారు. దాదావు 14 ఏళ్ల పాటు ఒక సంస్థను క్రమబద్ధంగా నడిపించడం, 42 దేశాలకు విస్తరించడం గొప్ప చర్య అని అభినందించారు. సందీప్ కృాఎషి ప్రశంసనీయమని పేర్కొంటూ తమ ప్రభుత్వంలో ఐటీ పాలసీ రూపకల్పనలో డబ్ల్యూటీఐటీసీని తప్పకుండా భాగస్వామ్యం చేస్తామని ప్రకటించారు. బెంగళూరు హైదరాబాద్ నగరాలను కంట్రీ కజిన్స్ అని కర్ణాటక ఐటీ మంత్రి ప్రశంసించడం సంతోషకరమని పేర్కొన్నారు. హైదరాబాద్ ఐటీ పరిశ్రమ వృాఎద్ధి కొనసాగిస్తామని, దేశంలో అగ్రగామిగా రూపొందించేందుకు కృాఎషి చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా డబ్ల్యూటీఐటీసీ చైర్మన్ సందీప్ మఖ్తల మాట్లాడుతూ తమ సంస్థ కార్యాచరణను ఐటీ మంత్రి శ్రీధర్ బాబు గుర్తించడం సంతోషకరమని తెలిపారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాల్లో తమను భాగస్వామ్యం చేయడం సంతోషకరమని అన్నారు. ఉద్యమంలో పాల్గొనడం, తదుపరి ప్రభుత్వానికి సహకరించిన విధంగానే ప్రస్తుత ప్రభుత్వానికి సైతం మద్దతు కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీహబ్ సీఈఓ శ్రీనివాస్ మహంకాళి, శ్రీనివాస్ తాలుక, వింగ్ కమాండర్ అనీష్, డబ్ల్యూటీఐటీసీ ముక్య సలహాదారుడు ఈవీ శ్రీనివాస్, సతీష్, నెల్లి ప్రసన్న, మహేశ్ కొనగాలు, ఇలియాస్, శ్రీజ ఆకుల, నిత్య , ఈశ్వర్ కొత్త, అమెరికాకు చెందిన ఎస్వీఎస్ కార్ప్ కళ్యాణ్ చివకుల, వివిధ ఐటీ కంపెనీల సీఈఓలు, ఇండస్ట్రీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో రాజకుటుంబీకుల

## ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కర్ణాటక,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మాజీ శాసన సభ్యులు గోనె ప్రకాశరావు పేర్కొన్నారు. త్వరలో సోనియాగాంధీని కలుస్తానన్నారు. రాజకుటుంబీకుల ఆస్తులు రెండు రాష్టాల్లో ఉన్నాయన్నారు. రాజ కుటుంబీకులు చనిపోయి వారి వారసులు మైనర్లు అయినప్పుడు వారి ఆస్తులు ప్రభుత్వ ఆధీనంలోకి వస్తాయన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన ఆస్తులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయన్నారు. కొంత మంది ప్రైవేటు వ్యక్తులు అన్యాయంగా ఆక్రమించుకున్నారన్నారు. బ్రిటీష్ కాలం నాటి కోర్ట్ ఆఫ్ ఆర్డర్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని గోనె ప్రకాశరావు పేర్కొన్నారు. కొన్ని లక్షల కోట్ల రూపాయల ఆస్తులను తెలంగాణ, కర్నాటక ప్రభుత్వాలు ఆధీనంలోకీ తెచ్చుకోవాలి. రాజ కుటుంబీకుల వారసులు ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నప్పుడు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వారి ఆస్తులు రిలీజ్ చెయ్యాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ప్రైవేటు వ్యక్తులు లక్షల కోట్ల ఆస్తులను దోచుకునే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి చిచ్చర పిడుగు. ఆయన మంచి పాలన అందిస్తున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో ఉన్న రాజకుటుంబీకుల ఆస్తులను ప్రైవేటు వ్యక్తుల కబంధ హస్తాల నుంచి స్వాధీనం చేసుకోవాలి.

# లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ నజర్

### కిసాన్ మోర్చా ఇంచార్జీగా బండికి కీలక బాధ్యతలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః లోక్ సభ ఎన్నికలకు ప్రధాన పార్టీలు సన్నద్ధం అవుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ అనే మరో యాత్రకు సిద్ధం అవుతున్నారు. తామేం తక్కువ కాదని అంటోంది అధికార భారతీయ జనతా పార్టీ. పార్టీ అంతర్గత కమిటీలను ప్రక్షాళన చేసింది. పలువురికి కీలక బాధ్యతలను అప్పగించింది. తెలంగాణ బీజేపీ మాజీ చీఫ్ బండి సంజయ్‌కు పెద్ద బాధ్యతను అప్పగించింది. గత వారం బీజేపీ ఆఫీస్ బేరర్లతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశం అయ్యారు. ఆ సమావేశంలో వచ్చే ఎన్నికల కోసం చేపట్టే కార్యక్రమాల గురించి చర్చించారు. బీజేపీలో వివిధ మోర్చాలకు కొత్త వారిని నియమించారు. కొత్త వారు వెంటనే బాధ్యతలు చేపడుతారని ప్రకటించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో ఆ సమావేశం జరిగిందని తెలిసింది. వచ్చే ఎన్నికల్లో సీట్ల సంఖ్య ఏమాత్రం తగ్గొద్దని మోడీ దిశానిర్దేశం చేశారని.. అందుకే వెంటనే మోర్చా అధిపతులను మార్చారని సమాచారం. తెలంగాణ బీజేపీ మాజీ చీఫ్ బండి సంజయ్‌కు కీలక బాధ్యతలను హై కమాండ్ అప్పగించింది. కిసాన్ మోర్చా ఇంచార్జీ బాధ్యతలను కట్టబెట్టింది. బీజేపీలో కీలకమైన వింగ్‌కు ఇకపై బండి సంజయ్ నేతృాఎత్వం వహిస్తారు. తెలంగాణలో బీజేపీ ఊవు రావడానికి ఆయనే కారణం. అందుకే కీలక బాధ్యతలు ఇచ్చింది. సునీల్ బన్సాల్‌కు యువ మోర్చా ఇంచార్జిగా నియమించింది. బైజయంత్ జే పాండాకు మహిళా మోర్చా బాధ్యతలు, తరుణ్ చుగ్‌కు ఎస్సీ మోర్చా బాధ్యతలు, రాధా మోహన్ దాస్ అగర్వాల్‌కు ఎస్టీ మోర్చా, వినోద్ తావ్డేకు ఓబీసీ మోర్చా, దుష్యంత్ కుమార్ గౌతమ్‌కు మైనార్టీ మోర్చా బాధ్యతలను కట్టబెట్టింది.

**ఓటు బ్యాంక్ పెంచడమే లక్ష్యం..?**

వచ్చే ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం బీజేపీ మోర్చా పదవులను కీలక నేతలకు అప్పగించింది. ఆ వింగ్స్ పటిష్టం చేసే బాధ్యత వీరిపై ఉంది. ఎటొచ్చి బీజేపీ ఓటు బ్యాంక్ పెంచడమే వీరి లక్ష్యంగా నిర్దేశించారు. హైకమాండ్ ఆదేశాలతో ఆ పనిలో నేతలు నిమగ్నం అయ్యారు

## ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

### తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన – అభయహస్తం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజల నుంచి ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆందోల్ నియోజకవర్గ ప్రజలు తనకు సేవ చేసే అవకాశం ఇచ్చారని.. అందుకు వారికి రుణపడి ఉంటానన్నారు. ఆందోల్‌ను అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు ప్రయత్నిస్తానని వ్యాఖ్యానించారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని వునరుద్ఘాటించారు. ప్రజాపాలన ద్వారా ప్రజలకు.. అర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు.

## దానం అనుచరులను వెంటనే అరెస్టు చేయాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బేగంపేటలోని ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో పేదల ఇళ్లు అన్యాయంగా కూల్చి కబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరులపై కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో భూకబ్జాదారులు పేదల ఇళ్లు కూల్చిన ప్రాంతాన్ని రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఈ.టి నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, సనత్‌నగర్ నియోజకవర్గం కార్యదర్శి ఎండి సలీం ఖాన్‌లతో కలిసి సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. కూల్చివేసిన ఇళ్లు తిరిగి నిర్మించుకోవడానికి ప్రభుత్వం సహాయం అందించాలన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా కృాఎషి చేస్తానని బస్తీ వాసులకు హామి ఇచ్చారు. దానం నాగేందర్ అనుచరులు తిరిగి పేదల జోలికొస్తే తాట తీస్తామని ఈ సందర్భంగా నారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇంతియాజ్ ఖాన్, సైఫ్‌ఖాన్, జావీద్, వెంకటేష్, దశరథ్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

### మహిళలు సంతోషిస్తుంటే..

## బీఆర్ఎస్ నేతలకు కడుపు మంట



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉచిత బస్సులలో మహిళలు ప్రయాణించడం లేదని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని.. అలాంటప్పుడు వారికి వచ్చిన సమస్య ఏమిటి? అని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు ఆరున్నర కోట్ల మంది మహిళలు ఉచిత బస్సులో ప్రయాణించారని తెలిపారు. అసెంబ్లీలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులు రెచ్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. తాను కనుక అసెంబ్లీలో ఉండి ఉంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆటలు సాగనిచ్చేవాడిని కాదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారని... కానీ బీఆర్ఎస్ నేతలు ఎప్పుడైనా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారా? అని ప్రశ్నించారు

## బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణ ప్రజల బాధ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినందుకు తెలంగాణ ప్రజలు చాలా బాధపడుతున్నారని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కేవలం రెండు శాతం ఓట్ల తేడా మాత్రమే ఉందని తెలిపారు. తక్కువ ఓట్ల శాతంతో బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో తెలంగాణ నేతలు అంటే చాలు బీఆర్ఎస్ పార్టీ.. పార్టీ నాయకులే గుర్తుకు వస్తారని పేర్కొన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం పక్కా అన్నారు.

## పనిలేకే 420 బుక్‌లెట్‌తో బద్నామ్ : బీఆర్ఎస్‌పై వీహెచ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ నేతలకు పనిలేక 420 బుక్ లెట్‌తో కాంగ్రెస్ పార్టీని బద్నామ్ చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపెంచారన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఎన్ని హామీలు నెరవేర్చారో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవరుస్తుందని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు భయం పట్టుకుందన్నారు.

## కాంగ్రెస్ ఫిర్యాదుపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ గుర్తింవు రద్దు చేయాలన్న కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఇచ్చిన హామీలు గుది బండల య్యాయని కాంగ్రెస్ పార్టీకి భయం మొదలైందన్నారు. ప్రభుత్వం నడపలేని అయోమయంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తింవు రద్దు చేయాలని పిచ్చిపిచ్చి ఉత్తరాలు రాస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చేది నమ్మకం లేక ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చారని ముందే చెప్పామన్నారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తింవు రద్దు చేయడం కాదు హామీలు అమలు చేయకపోతే ప్రజలు కాంగ్రెస్‌ను రద్దు చేస్తారని హెచ్చరించారు. 200 యూనిట్లు ఉచితమని ముక్కుపిండి బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తింవు రద్దు చేయడం ఎవ్వరి వల్ల సాధ్యం కాదని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.

### దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌పై

# హైకోర్టులో విచారణ

- ఆర్టికల్ 171 ప్రకారం కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపకూడదన్న పిటిషనర్ తరపు న్యాయవాది
- ఆర్టికల్ 361 ప్రకారం పిటిషన్‌కు అర్హత లేదన్న గవర్నర్ తరపు న్యాయవాది
- విచారణను జనవరి 23వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గత ప్రభుత్వం నామినేట్ చేసిన ఎమ్మెల్సీలను గవర్నర్ తిరస్కరించడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు వేసిన పిటిషన్ మీద విచారణను హైకోర్టు వాయిదా వేసింది. పిటిషన్‌కు విచారణార్హతపై తేలుస్తామని సీజే ధర్మాసనం శుక్రవారం తెలిపింది. తదుపరి విచారణను జనవరి 23వ తేదీకి వాయిదా వేసింది. గత ప్రభుత్వం దాసోజు శ్రవణ్, సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే గవర్నర్ సౌందరరాజన్ ఈ ఫైలును తిరస్కరించారు. దీంతో వీరిద్దరు హైకోర్టును ఆశ్రయించారు. ఆర్టికల్ 171 ప్రకారం కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీల్లేదని పిటిషనర్లు కోర్టుకు వెల్లడించారు. అదే సమయంలో ఆర్టికల్ 361 ప్రకారం పిటిషన్‌కు అర్హత లేదని గవర్నర్ తరవు న్యాయవాది... హైకోర్టు దృాఎష్టికి తీసుకు వెళ్లారు. అయితే హైకోర్టు విచారణను వాయిదా వేసింది.



## చంద్రబాబుకు నేను వెన్నుపోటు పొడవలేదు : కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు

అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి ఎంపీ కేశినేని నానిని టీడీపీ అధినేత చంద్రబాబు పక్కన పెట్టేయడం విజయవాడ రాజకీయాల్లో వేడి పుట్టిస్తోంది. తమ అధినేత ఆదేశాలను శిరసా వహిస్తానని ఫేస్ బుక్ ద్వారా ఆయన తెలిపారు. అయితే, కాసేపటి క్రితం మీడియాతో ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తనని వద్దని చంద్రబాబే అనుకున్నారని, తాను అనుకోలేదని ఆయన అన్నారు. తన మీద, విజయవాడ ప్రజల మీద తనకు నమ్మకం ఉందని, తానేం చేయాలో కాలమే నిర్ణయిస్తుందని చెప్పారు. ఇండిపెండెంట్ గా పోటీ చేసినా గెలుస్తానని తాను ఇంతకు ముందే చెప్పానని అన్నారు. పదేళ్లుగా విజయవాడను ఎంతో అభివృద్ధి చేసిన తాను ఖాళీగా ఉంటే కార్యకర్తలు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు తాను వెన్నుపోటు పొడవలేదని... పొడిస్తే ఇంకా మంచి పొజిషన్ లో ఉండే వాడినని నాని చెప్పారు. విజయవాడ ఎంపీగా తాను హ్యాట్రిక్ సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీకి వెళ్లాలంటే ఒక ఫ్లైట్ కాకుంటే మరొక ఫ్లైట్ చూసుకోవాలని... ఏ ఫ్లైట్ లేకపోతే ప్రైవేట్ జెట్ లో వెళ్లాలి కదా అంటూ పార్టీ మార్పు గురించి సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారు. నామినేషన్ ల చివరి రోజు వరకు నాన్చకుండా... ఎన్నికలకు చాలా ముందుగానే తనకు టికెట్ లేదని చెప్పేశారని అన్నారు. చెప్పాల్సిందంతా ఫేస్ బుక్ లో క్లియర్ గా చెప్పేశానని... ఎవరికి అర్థమైనట్టు వారు రాసుకోవచ్చని మీడియాను ఉద్దేశించి నాని అన్నారు. మీడియాను పట్టించుకోవడాన్ని తాను ఎప్పుడో మానేశానని చెప్పారు. మీడియాకు మసాలా కావాలని... తినబోతూ రుచులెందుకని, ఒకేరోజు అన్ని విషయాల గురించి మాట్లాడటం ఎందుకని అన్నారు. రేవంత్ రెడ్డి దొంగ అంటూ ఓ వర్గం మీడియా తెలంగాణ ఎన్నికల్లో ఎంతో ప్రచారం చేసిందని... ఇప్పుడు ఆయన సీఎం అయి కూర్చున్నారని చెప్పారు. మీడియా పీకింది ఏముందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# సామాజిక విప్లవం జగన్ చేతల్లో చూపించారు

- అంబేద్కర్ స్ఫూర్తితో సీఎం జగన్ : మంత్రి విశ్వరూప్
- చంద్రబాబు బీసీలను బానిసలుగా చూసేవాడు : మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ
- వారు తలెత్తుకుని జీవించగలుగుతున్నారు : రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణ
- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో మల్కిపురంలో బస్సు యాత్ర




కోనసీమ జిల్లా నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : వైఎస్సార్సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర 40వ రోజుకు చేరుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో మల్కిపురంలో బస్సు యాత్ర సాగింది. మలికిపురంలోని కేఎస్ఎన్రాజు నివాసంలో వైఎస్సార్సీపీ నేతల మీడియా సమావేశం అనంతరం రెండు గంటలకు శివకోడు లాకుల నుండి బస్సుయాత్ర ప్రారంభమైంది. మలికిపురం ప్రధాన సెంటర్లో నిర్వహించిన బహిరంగలో మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, విశ్వరూప్, ఎంపీలు అనురాధ, మోపిదేవి తదితరులు హాజరయ్యారు. మలికిపురంలో సామాజిక సాధికార సభ విజయవంతమైంది. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

అంబేద్కర్ స్ఫూర్తితో సీఎం జగన్ : మంత్రి విశ్వరూప్
సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభివృద్ధి సీఎం జగన్ హయాంలోనే జరిగిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని సీఎం నెరవేర్చారన్నారు. సామాజిక సాధికారతను సీఎం జగన్ చేతల్లో అమలు చేసి చూపించారని, రాష్ట్రంలో సామాజిక విప్లవం నడుస్తోందని మంత్రి అన్నారు. 2024లో జగన్ రెండోసారి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉంది. అంబేద్కర్ స్ఫూర్తితో నడుస్తున్న ఏకైక నాయకుడు సీఎం జగన్. అభివృద్ధి చదువు ద్వారానే సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టిన నాయకుడు. బీసీ, ఎస్సీ ఎస్టీల మైనార్టీల ఆత్మ గౌరవాన్ని గుర్తించిన వ్యక్తి జగన్అ ని మంత్రి కొనియాడారు.

చంద్రబాబు బీసీలను బానిసలుగా చూసేవాడు : మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ
మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాజోలు నియోజక వర్గం నాకు పుట్టిల్లు. ఇక్కడ నేతలు కృష్ణంరాజు, జక్కంపూడిల సహకారంతో ఎదిగాను. వైఎస్సార్, సీఎం జగన్ నాకు రాజకీయంగా గుర్తింపునిచ్చారు. చంద్రబాబు బీసీలను బానిసలుగా చూసేవాడు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీల ఆత్మగౌరవం గుర్తించిన వ్యక్తి సీఎం జగన్ మాత్రమే. అబద్ధం 14 ఏళ్ల పాటు పాలించింది. జగన్ అనే నిజం వెలుగులోకి వచ్చి ప్రజల సమస్యలు తీర్చిందని మంత్రి వేణు పేర్కొన్నారు.వారు తలెత్తుకుని జీవించగలుగుతున్నారు : రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణ మాట్లాడుతూ పేదల సమస్యల గురించి మాట్లాడే నాయకులను మాత్రమే గతంలో చూశాం. సమస్యలను పరిష్కరించి, చేతల్లో అభివృద్ధిని చూపిన నాయకుడు సీఎం జగన్ మాత్రమే. అంబేద్కర్ ఆలోచన విధానాలను అక్షరాల అమలు చేసిన నాయకుడు సీఎం జగన్. చిన్న వర్గాలకు చెందిన బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు చెందిన అనేక మందికి సీఎం జగన్ మార్కెట్ చైర్మన్లుగా, దేవాలయాలు చైర్మన్లుగా పదవులిచ్చి సమాజంలో గౌరవం కల్పించారని ఎంపీ చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలు తలెత్తుకుని జీవించ గలుగుతున్నారంటే అది వైఎస్ జగన్ వల్లే సాధ్యమైంది. ఈ వర్గాలకు నిజమైన సాధికారత చేకూరింది. ఎవరి దగ్గర చేయి చాచకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలు వాళ్ల కాళ్లపై వాళ్లు జీవించగలిగే పరిస్థితిని జగన్ కల్పించారు. దేశంలోని అత్యున్నతమైన రాజ్యసభ పదవులు నలుగురు బీసీలకు జగన్ కట్టబెట్టారు. చంద్రబాబు తన పార్టీలో డబ్బున్న వారికి రాజ్యసభ స్థానాలు అమ్ముకుంటాడు. 14 ఏళ్ల పాటు సీఎంగా ఉన్న చంద్రబాబు బీసీలకు చిన్నపాటి రాజకీయ హోదా కూడా చంద్రబాబు ఇవ్వలేకపోయాడు. 2024లో కూడా సీఎంగా జగనే రావాలని మోపిదేవి పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం సీఎం జగన్ లక్ష్యం



అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : అర్హులైన ఉండి ఏ కారణం చేతనైనా లబ్ది పొందని వారికి మరో అవకాశం కల్పించి వివిధ సంక్షేమ పథకాల కింద జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించిందని,శతశాతం అర్హులైన లబ్దిదారులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు. 2023 ఆగస్టు1 నుండి డిసెంబర్ 31 మధ్య కాలంలో లబ్ది పొందని 68,990 మందికి శుక్రవారం రూ. 97.76 కోట్లు ఆర్థిక సాయం అందించారని తెలిపారు. వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం, జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ నేతన్న నేస్తం, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ వాహన మిత్ర, జగనన్న చేదోడు, వైఎస్సార్ కళ్యాణమస్తు, సాదీ తోఫా, వైఎస్సార్ మత్స్యకార భరోసా మొదలగు పథకాల కింద గతంలో లబ్ది పొందని అర్హులైన లబ్దిదారులకు ఆర్థిక సాయం అందించారని అన్నారు.

జాతీయ స్థాయిలో ఏపీకి ఆరు అవార్డులు : వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ లో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో 6 అవార్డులు సొంతం చేసుకోవడంతో రాష్ట్రంలోని చైతన్యవంతమైన విభిన్న స్థానిక పరిశ్రమల సత్తా జాతీయ స్థాయిలో అద్దం పట్టిందని విజయసాయి రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అరకు కాఫీ, ఉప్పాడ జమ్దానీ చీరలు, పొందూరు కాటన్ చీరలు, గద్వాల్ చీరలు, మండపల్లి పట్టు చీరలు, మంగళగిరి చేనేత వస్త్రాలు సత్ఫలితాలను అందించాయని అన్నారు.

2023 ఏపీకి పారిశ్రామిక విజయాల సంవత్సరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2023 పారిశ్రామిక విజయాల సంవత్సరంగా విజయసాయి రెడ్డి అభివర్ణించారు. గడిచిన ఏడాదిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని అన్నారు. రూ. 13 లక్షల కోట్ల ప్రతిపాదనలు, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ, ఎంఎస్ఎంఈ వృద్ధిలో ఏపీ తన మార్కును ప్రదర్శించిందని అన్నారు. సులభతర వాణిజ్య ర్యాంకులో ప్రథమ స్థానం కొనసాగింపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమర్థతకు అద్దం పడుతోందని అన్నారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్ కు, అన్ని రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమం కొనసాగేందుకు ప్రజలు 2024లో మరోమారు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని విజయసాయి రెడ్డి కోరారు.

# సర్కారు నయా పంథా

- నూతన వ్యవస్థపై నజర్
- వాలంటీర్ల వ్యవస్థపై తర్జనభర్జన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: వాలంటీర్ల వ్యవస్థ తెలంగాణలో ఏర్పాటు చేసే విషయమై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తర్జనభర్జన పడుతున్నది. ఈ వ్యవస్థను ప్రారంభిస్తే కలిగే ప్రయోజనాలపై దృష్టి సారించినట్టు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం ఈ విధానం అమలు చేసేందుకు కసరత్తు ప్రారంభించినట్లు తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది. ఇందిరమ్మ కమిటీల ఏర్పాటులో భాగంగా వాలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం చుడుతోంది. దాదావు 80 వేల వాలంటీర్ల ఉద్యోగాల నియామకాలు చేపట్టనున్నట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం ఏపీ అమలు చేస్తున్న వాలంటీర్ల వ్యవస్థ అమలు దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలోనూ వాలంటీర్ల వ్యవస్థ గురించి ఎన్నికల ముందే కాంగ్రెస్ మేనిఫెస్టో రూపకల్పన సమయంలో చర్చ జరిగింది. ప్రజలకు మేలు చేసే ఏ నిర్ణయమైనా అమలు చేయటానికి వెనుకాడమని నాడు కాంగ్రెస్ ముఖ్యులు స్పష్టం చేసారు. ఇందులో భాగంగానే ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం గ్రామ గ్రామన ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటుకు నిర్ణయించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లటంతో పాటుగా..అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందేలా చూడాలనేది ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది. ఇందుకు వాలంటీర్ వ్యవస్థ ఎంపిక చేయాలని భావిస్తోంది. ఆరు గ్యారెంటీల అమలు కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని పార్టీ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు. ఈ గ్యారంటీల అమలుతో పాటుగా ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు వాలంటీర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామ కమిటీల ద్వారా వాలంటీర్ల వ్యవస్థతో ప్రతీ ఇంటికి పథకాలను అందేలా చూడాలనేది అసలు లక్ష్యంగా పార్టీ నేతలు చెబుతున్నారు. రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయితీలు, 142 మున్సిపాల్టీలు ఉన్నాయి. వీటి పరిధిలో సేవలు అందించేందుకు దాదావుగా 80 వేల మంది వాలంటీర్లు అవసరం అవుతారని అంచనా వేస్తున్నారు. ఏపీలో వాలంటీర్లకు ప్రతీ నెలా రూ 5 వేల గౌరవ వేతనం అందిస్తున్నారు. మరో రూ 750 ప్రోత్సాహకంగా ఇస్తున్నారు. ఇప్పుడు తెలంగాణలో వాలంటీర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తే వారికి చెల్లింపులు ఎలా ఉంటాయనేది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లటంతో పాటుగా.. ప్రభుత్వ నిర్ణయాలను వీరి ద్వారా ప్రతీ ఇంటికి చేరేలా చేయటంలో వీరి పాత్ర కీలకంగా ఉంటుందని చెబుతున్నారు. అయితే, వాలంటీర్ల వ్యవస్థగానే ఈ విధానాన్ని కొనసాగిస్తారా లేక ఇందిరమ్మ కమిటీల పేరుతోనే అమలు చేస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. అయితే, వాలంటీర్ల తరహాలోనే తెలంగాణలోనూ సేవలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు అధికార వర్గాల సమాచారం. దీని పైన ఒకటి రెండు రోజుల్లోనే ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## రేపటితో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగుస్తోంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలోని 54వ డివిజన్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన - అభయహస్యం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలవద్దకే పాలన తీసుకుపోవాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. రేపటితో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగుస్తుందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు చివరి రోజైన శనివారం తమ తమ గ్రామ పంచాయతీ కార్యాలయాలు లేదా పట్టణాలలోని వార్డు కార్యాలయాల్లో అధికారులకు దరఖాస్తులను అందించవచ్చునని సూచించారు.

ఆరు గ్యారెంటీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. మిగతా పథకాల లబ్ధి కోసం ప్రజలు ఆందోళన చెందవద్దని... అర్హులైతే మీ ఇంటికే పథకాలు నడిచివస్తాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తుమ్మల పలువురు దరఖాస్తుదారులతో ముచ్చటించారు.

# మూడో జాబితాపై సీఎం జగన్ కసరత్తు

- క్యాంప్ ఆఫీసుకు ఎమ్మెల్యేల క్యూ !
- గుమ్మనూరు జయరాంకు ప్రత్యామ్నాయ అభ్యర్థి
- 2,3 రోజుల్లో 15 మందితో మూడో లిస్టు
- రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ
- పలువురు అసంతృప్తులను బుజ్జగిస్తోన్న అధిష్టానం



అమరావతి: సీఎం జగన్ మూడో జాబితాపై కసరత్తు చేస్తున్నారు. ఈ తరుణంలో సీఎంవో కార్యాలయానికి నేతలు క్యూకడుతున్నారు. క్యాంపు కార్యాలయానికి వచ్చిన మంత్రి గుమ్మనూరు జయరాం వచ్చారు. గుమ్మనూరు జయరాం ప్రాతినిధ్యం వహిస్తున్న ఆలూరు సెగ్మెంట్లో ప్రత్యామ్నాయం పార్టీ హైకమాండ్ చూస్తున్నట్లు సమాచారం. దీంతో పెద్దలను కలిసి మరోసారి అవకాశం ఇవ్వాలని విజప్తి చేస్తున్నారు. సీఎంఓకు మైలవరం ఎమ్మెల్యే వసంత, రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లిఖార్జున రెడ్డి వచ్చారు. సీఎం క్యాంపు కార్యాలయానికి దర్శి ఎమ్మెల్యే మద్ది శెట్టి వేణుగోపాల్, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నరసారావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వచ్చారు. పలు నియోజకవర్గాల ఇన్ చార్జీల మార్పులపై సీఎం వైఎస్ జగన్ కసరత్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. 2,3 రోజుల్లో 15 మందితో మూడో లిస్టును వైసీపీ విడుదల చేయనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని వైసీపీ పార్టీ సర్వేలల్లో గెలవ లేని సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ కట్ చేస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాల్లో కొత్త వారికి ఛాన్స్ ఇస్తుంది. ఇప్పటికే కొత్త ఇంఛార్జిలను నియమిస్తూ రెండు లిస్టులను వైసీపీ విడుదల చేసింది. వచ్చే ఎన్నికల్లో గెలవాలని సీఎం జగన్ డిసైడ్ అయ్యారు. అధికారం కోల్పోవద్దనే ఆలోచనలో గెలవని సిట్టింగ్ ఎమ్మెల్యేలను మారుస్తూ కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఫస్ట్, సెకండ్ లిస్టులను పార్టీ విడుదల చేసింది. 2024 ఎన్నికల టీమ్పై సీఎం జగన్ కసరత్తు చేస్తున్నారు. నియోజకవర్గ అభ్యర్థుల మార్పులు ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా మూడో లిస్ట్ పై రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. మరో రెండు మూడు రోజుల్లో మూడో లిస్ట్ కూడా విడుదల కానున్నట్లు తెలుస్తోంది.

గత ఎన్నికల్లో 151 మంది ఎమ్మెల్యేలుగా విజయం సాధిస్తే ..ఈసారి వారిలో కొందరికి గెలుపు అవకాశాలు లేవని సర్వేలో తేలడంతో జగన్ ఎమ్మెల్యేల పేర్లను, నియోజకవర్గాలను తారుమారు చేసి బరిలోకి దింపాలని చూస్తు్ను. ఇందులో భాగంగానే మొదటి జాబితాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలను కాదని 11మందికి నియోజకవర్గ ఇన్చార్జులుగా ప్రకటించారు. అటుపై రెండో జాబితా కూడా విడుదల చేసి మిగిలిన ఎమ్మెల్యేలకు షాక్ ఇచ్చారు. రెండో జాబితాలో 27మంది నేతలను మార్చింది వైసీపీ అధిష్టానం. ఇక ఇప్పుడు మూడో లిస్ట్ కూడా రెడీ చేసినట్లుగా తెలుస్తోంది. ఈజాబితాలో కూడా 10-15మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాలు, పేర్లు తారుమారు అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో పలువురు అసంతృప్తులను అధిష్టానం బుజ్జగిస్తోంది. వారికి ఏదో విధంగా పదవులు కట్టబెడతామని హామీతో కూల్ చేస్తోంది. రెండోసారి అధికారంలో రావాలని జగన్ ఇస్తున్న ధైర్యంతో నియోజకవర్గాలు మార్చిన సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఇప్పుడు పోటీకి సై అంటున్నారు.

# వైసీపీ నుంచి మేం వెళ్లిపోతున్నాం



అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి వైసీపీలో టికెట్ల వ్యవహారం మరింత ముదురుతోంది. ఇప్పటికే పలువురు పార్టీని వీడారు. ఆ బాటలోనే మరికొందరు నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా రాయదుర్గం ఎమ్మెల్యే కావు రామచంద్రరెడ్డి కూడా వైసీపీకి గుడ్ బై అంటూ వ్యాఖ్యానించారు. ఇవాళ కావు రామచంద్రరెడ్డి సీఎం జగన్ ను కలిసి మాట్లాడేందుకు తాడేపల్లి వచ్చారు. అయితే ఆయనకు అపాయింట్ మెంట్ దక్కలేదు. దాంతో, ఆయన తీవ్ర ఆవేదనతో మీడియాతో మాట్లాడారు. జగన్ నమ్ముకుని కాంగ్రెస్ నుంచి వచ్చామని, కానీ తమ జీవితాలు సర్వనాశనం అయ్యాయని వ్యాఖ్యానించారు. సర్వే పేరు చెప్పి టికెట్ లేదనడం తీవ్రంగా బాధించిందని, నమ్మించి గొంతు కోశారని వాపోయారు. నా ఆవేదనను సీఎంతో చెప్పుకునేందుకు తాడేపల్లి వస్తే, కనీసం కలిసేందుకు కూడా అవకాశం ఇవ్వలేదు అని ఆరోపించారు. ఉదయం వచ్చానని, కానీ సీఎం బిజీగా ఉన్నారంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్చోబెట్టి పంపించేశారని వెల్లడించారు. ఇంతకంటే అవమానం మరొకటి లేదని, వైసీపీ నుంచి వెళ్లిపోతున్నామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కల్యాణదుర్గం నుంచి తాను, రాయదుర్గం నుంచి తన భార్య కానీ, కొడుకు కానీ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని కావు రామచంద్రరెడ్డి వెల్లడించారు. పలుమార్లు టికెట్ వద్దని చెప్పాను... అయినా కూడా, ప్రభుత్వం వస్తే మంత్రి పదవి ఇస్తామని చెప్పి 2014లోనూ. 2019లోనూ నాకు టికెట్ ఇచ్చారు. కానీ మంత్రి పదవి ఇవ్వలేదు. అయినా మేం దానిపై ఎప్పుడూ అడగలేదు.

# కేఏ పాల్‌పై హత్యాయత్నం

- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఓ ఆడియో క్లిప్
- విశాఖపట్నంలోని ఓ ఆస్పత్రిలో పాల్‌కు చికిత్స



విశాఖపట్నం .... ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆడియో పేరుతో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ ఆడియో క్లిప్ ప్రకారం ఆయనపై డిసెంబర్ 25న హత్యాప్రయత్నం జరిగింది. ఈ క్రమంలోనే క్రిస్మస్ పండుగనాడు తనకు ఫుడ్ పాయిజనింగ్ ఇచ్చారని వెల్లడించారు. ప్రస్తుతం విశాఖలో ట్రీట్ మెంట్ తీసుకుంటున్నానని తెలిపారు. దేవుడి దయవల్ల బతికి బయట పడినట్లు ఆయన స్పష్టం చేశారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఇలా జరిగిందని అన్నారు. తన వ్యాఖ్యలు, ప్రకటనలతో తరచూ వార్తల్లో నిలిచే ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై హత్యాయత్నం జరిగిందని ఆయన బాంబు పేల్చారు. క్రిస్మస్ వేడుకల సమయంలో డిసెంబర్ 25న తనను చంపే ప్రయత్నం జరిగిందని పాల్ ఆరోపించారు. క్రిస్మస్ పండుగ వేళ టార్గెట్ చేసుకుని.. తనకు ఫుడ్ పాయిజన్ అయ్యేలా చేశారని పాల్ ఆరోపణలు చేయడం గమనార్హం. ఫుడ్ పాయిజనింగ్ తరువాత ప్రస్తుతం కోలుకుంటున్నానని కేఏ పాల్ వెల్లడించారు. ప్రస్తుతం విశాఖపట్నంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు పాల్ చెప్పారు. దేవుడి దయ వల్ల తాను ప్రాణాలతో బతికి బయటపడ్డానని ఆయన అన్నారు. ఈ విషయం చెప్పొచ్చో లేదోనని.. ఇన్ని రోజులు తాను మౌనంగా ఉన్నానని తెలిపారు. పది రోజుల నుంచి నరకం అనుభవిస్తున్నానని ఆయన వాపోయారు. ఎవరికీ తెలియకుండా రహస్యంగా చికిత్స తీసుకుంటున్నట్లు పాల్ చెప్పడం గమనార్హం. రాజకీయ కుట్రలతో తనపై హత్యాయత్నం జరిగిందని కేఏ పాల్ ఆరోపణలు చేశారు. ఆయన చెప్పినట్లుగా ఓ ఆడియో క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారింది. అయితే, తనపై విష ప్రయోగం జరిగిందని కేఏ పాల్ పేరుతో ఆడియో లీక్ కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటివి అనేకం ఉన్నాయి మెడికో ప్రీతి కేసు మొదలు గత ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించినందుకు తనను టార్గెట్ చేశారని పలుసార్లు మీడియా ముందుకు వచ్చి ఆరోపించారు. చాలాకాలం తరువాత తిరిగి మరోసారి విషప్రయోగం అంటూ ఆడియో క్లిప్ విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది.

## అంతర్జాతీయ తెలుగు మహాసభలు ప్రారంభం



రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరంలోని గైట్ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు ప్రారంభమయ్యాయి. మహాసభలను ఛత్తీస్గఢ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి జ్యోతి వెలిగించి సభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర సరస్వతి మాట్లాడుతూ.. తెలుగు మాట్లాడేందుకు, పిల్లలతో మాట్లాడించేందుకు తల్లిదండ్రులు ఇష్టపడటం లేదన్నారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ రాంమాధవ్ మాట్లాడుతూ.. తెలుగు భాష గొప్పదని.. దానికి 2,500 ఏళ్ల నాటి చరిత్ర ఉందని చెప్పారు. అంతర్జాతీయ తెలుగు మహాసభలను ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ తెలుగు పండగ ఈనెల 7వ తేదీ వరకు జరగనుంది.

## పవన్ కల్యాణ్‌కు మరోసారి సవాల్ విసిరిన వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి



అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి జనసేనాని పవన్ కల్యాణ్ కు మరోసారి సవాల్ విసిరారు. దమ్ముంటే కాకినాడలో తనపై పోటీ చేయాలంటూ పవన్ కల్యాణ్ కు గతంలోనే చాలెంజ్ విసిరానని, ఇప్పుడు మళ్లీ సవాల్ చేస్తున్నానని అన్నారు. ఇటీవల పవన్ మూడ్రోజుల పాటు కాకినాడలో ఉన్నప్పుడైనా స్పందించాలని కోరానని, కానీ ఆయన తన సవాల్ ను స్వీకరించకుండానే వెళ్లిపోయాడని అన్నారు. దాంతో తాను ప్రెస్ మీట్ పెట్టి, కనీసం గ్లాసు గుర్తుతో తనపై వాళ్ల అభ్యర్థినైనా నిలపాలని పేర్కొన్నానని ద్వారంపూడి వివరించారు. కాకినాడలో పవన్ ఎవర్ని బరిలో దింపుతాడో చూద్దాం... ఎవరిని దింపినా ఎదుర్కొనేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. కాకినాడలో గాజు గ్లాసు గుర్తుతో జనసేన అభ్యర్థి పోటీ చేస్తారని భావిస్తున్నాను. గ్లాసు గుర్తుతో అభ్యర్థిని బరిలో దింపకపోతే... పవన్ కల్యాణ్ గతంలో నాపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నట్టే లెక్క అని ద్వారంపూడి స్పష్టం చేశారు.


# సైంధవ్ నిర్మించే అవకాశం రావడం నా అదృష్టం



విక్టరీ వెంకటేష్ 75 మైల్ స్టోన్, మోస్ట్ ఎవైటెడ్ మూవీ సైంధవ్. వెరీ ట్యాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. నిహారిక ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతి ష్ఠాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం జనవరి 13న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత వెంకట్ బోయనపల్లి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. వెంకటేష్ నాకు ఇష్టమైన హీరో. నాని గారితో శ్యామ్ సింగరాయ్ సినిమా చేస్తున్న సమయంలో శైలేష్ కొలను హిట్ ట్రైలర్ చూశాను. అది నాకు, నానికి చాలా నచ్చింది. అప్పటికే నాకు శైలేష్‌తో పరిచయం వుంది. వెంకటేష్‌తో కలసి సినిమా చేస్తే బావుంటుందని అనుకున్నాం. శైలేష్, వెంకటేష్ ని కలిశాడు. వాళ్ళిద్దరి వేవ్ లెంత్ చక్కగా కలిసింది. శైలేష్ చెప్పిన కథ వెంకటేష్‌గారికి చాలా నచ్చింది. 24 గంటల్లో ప్రాజెక్ట్ ఓకే అవ్వడం నాకూ చాలా సర్ ప్రైజ్ గా అనిపించింది. వెంకటేష్ గారి 75వ చిత్రం చేసే అవకాశం రావడం నా అదృాఎష్టంగా భావిస్తున్నాను. వెంకటేష్ గారితో కలసి పని చేయాలని నా కోరిక. దర్శకుడు శైలేష్ ఒక్కడే వెళ్లి ప్రాజెక్ట్ ఓకే చేయించుకొని వచ్చాడు. ఈ విషయంలో క్రెడిట్ అతనికి దక్కుతుంది. ఇది వెంకటేష్ 75వ చిత్రమని తెలుసు. అయితే ఆయన ఒప్పుకుంటారా లేదా అనేది తెలీదు. మా ప్రయత్నం మేము చేశాం. ఇదే విషయం వెంకటేష్ గారి చెప్పాను. ఇదంతా డెస్టినీ అని వెంకటేష్ గారు అన్నారు. ఈ కథ చాలా పెద్దది. కథ అనుకున్నప్పుడే ఇది ఎక్స్పెన్సివ్ మూవీ అని తెలుసు. కథకు తగట్టుగా చాలా గ్రాండ్ గా నిర్మించాం. సైంధవ్ చూస్తున్నప్పుడు అందులోని అద్భుతమైన ఎమోషన్ కన్నీళ్లు తెప్పిస్తుంది. సినిమా చూసి బయటికి వస్తున్నప్పుడు ప్రేక్షకుడి కళ్ళల్లో గొప్ప భావోద్వేగంతో కూడిన కంటతడి కనిపిస్తుంది. సైంధవ్ న్యూ ఏజ్ యాక్షన్ తో కూడిన మంచి ఫ్యామిలీ సినిమా. వెంకటేష్ గారు చాలా సరదాగా వుంటారు. సినిమా కంటెంట్ పట్ల చాలా ఆనందంగా వున్నారు. ఆయన సహజంగానే చాలా యాక్టివ్ గా వుంటారు. ప్రమోషనల్ ఈవెంట్స్ ని చాలా ఎంజాయ్ చేస్తూ చేశారు.

# యాత్ర 2 ఆకట్టుకుంటోన్న టీజర్

మహి వి రాఘవ్ దర్శకత్వంలో త్రీ ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్, శివ మేక సంయుక్తంగా నిర్మిస్తోన్న చిత్రం యాత్ర 2. ఇందులో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పాత్రలో మలయాళం సూపర్ స్టార్ మమ్ముట్టి, వై.ఎస్.జగన్ పాత్రలో కోలీవుడ్ స్టార్ జీవా నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఫిబ్రవరి 8న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం మేకర్స్ యాత్ర 2 టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ను గమనిస్తే... వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కొడుకుగా వై.ఎస్.జగన్ (జీవా) రాజకీయాల్లోకి రావటానికి కారణమేంటనే అంశాన్ని చిన్నహర్ట్ టచింగ్ సన్నివేశంతో చూపించారు. అదే సందర్భంలో తండ్రిలాంటి నాయకుడిని కోల్పోయినప్పుడు వారిని ఓదార్చటానికి ఓదార్పు యాత్ర చేద్దామంటే నాటి రాజకీయ నాయకులు ఎలాంటి అడ్డంకులు సృష్టించారనే విషయాన్ని కూడా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ఆ అడ్డంకులను జగన్ ఎలా అధిగమనించారు.. తిరుగులేని ప్రజా నాయకుడిగా ఎలా ఎదిగారనేదే యాత్ర 2 సినిమా. 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్లో జరిగిన రాజకీయ ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు డైరెక్టర్ మహి. ఇందులో నారా చంద్రబాబు నాయుడు పాత్రలో బాలీవుడ్ నటుడు మహేష్ మంజ్రేకర్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పాత్రలో సుజానె బెర్నెర్ట్, వై.ఎస్.భారతి పాత్రలో కేతకి నారాయణన్ నటించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర ఆధారంగా యాత్ర చిత్రాన్ని తెరకెక్కించారు. అత్యంత ప్రజాదరణను పొందిన ఈ చిత్రంకు కొనసాగింపుగా యాత్ర 2 ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు రానుంది. యాత్ర సినిమాను ఫిబ్రవరి 8, 2019లో విడుదల చేసిన సంగతి తెలిసిందే.



# కన్నప్పతో అవ్రామ్ మంచు ఎంట్రీ



డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజక్ట్‌గా రాబోతోన్న కన్నప్ప సినిమా మీదున్న అంచనాల గురించి అం దరికీ తెలిసిందే. న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుని ఇటీవలే ఇండియాకు తిరిగి వచ్చింది కన్నప్ప టీం. తాజాగా కన్నప్ప నుంచి మరో అప్‌డేట్‌ను ఇచ్చారు మేకర్లు. ఇప్పటి వరకు ఈ చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్, మోహన్ బాబు వంటి హేమాహేమీలు నటిస్తున్నారని ప్రకటించారు. ఇక ఇప్పుడు మంచు వారి నుంచి మూడో తరం కూడా ఈ కన్నప్ప సినిమాలో నటిస్తున్నారు.

మోహన్ బాబు వారసుడిగా విష్ణు మంచు రాగా.. విష్ణు మంచు వారసత్వంగా అవ్రామ్ మంచు కన్నప్పతో ఎంట్రీ ఇవ్వనున్నారు. విష్ణు మంచు తన ఐదేళ్ల కొడుకు అవ్రామ్ సినిమా రంగ ప్రవేశాన్ని అద్భుతమైన దృశ్యకావ్యమైన 'కన్నప్ప'తో మొదలుపెట్టారు. టార్చ్ బేరర్, లెజెండరీ భారతీయ నటుడు డాక్టర్ ఎం.మో హన్ బాబు నుంచి మొదలుకొని ఈ చిత్రంలో మూడు తరాలకు చెందిన మంచు కుటుంబ సభ్యులు నటిస్తున్నట్టు అయింది. న్యూజి లాండ్ లోని సుందరమైన ప్రకృతి దృశ్యాల నడుమ 90 రోజులు నిర్విరా మంగా షూటింగ్ చేసిన సంగతి తెలి సిందే. అవ్రామ్ పాత్రకు కన్నప్పలో ఎంతో ప్రాధాన్యత ఉందని తెలు స్తోంది. తన కొడుకు ఇలా సినీ ఎంట్రీ ఇస్తుండటంపై విష్ణు మంచు స్పందించారు. ఈ 'కన్నప్ప' సినిమాకు నా జీవితంలో ఎంతో ప్రాధాన్యం ఉం టుంది. నా కొడుకు అవ్రామ్ కీలక పాత్రలో నటించడం చాలా గర్వకారణం. ఇది కేవలం ఒక చిత్రం మాత్ర మే కాదు. ఇది మా కుటుంబం యొక్క మూడు తరాల కలయికతో వస్తోన్న అరుదైన చిత్రం అంటూ చెప్పు కొచ్చారు. కన్నప్ప మొదటి షెడ్యూల్ ముగియగానే విష్ణు మంచు తనకు సహకరించిన టీంకు థాంక్స్ చెప్పారు.

# దేవుడే అంటున్న నా సామిరంగ



కింగ్ నాగార్జున అక్కినేని మోస్ట్ ఎవైటెడ్ సంక్రాంతి అట్రాక్షన్ 'నా సామిరంగ' కోసం ఆస్కార్- అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. మొదటి పాట మెలోడియస్ చార్ట్బస్టర్ అయితే, టైటిల్ నంబర్గా ఉన్న రెండవ పాట మ్యాసీగా అలరించింది. మూడవ సింగిల్- 'దేవుడే తన చేతితో' పాటని విడుదల చేశారు. నాగార్జున, అల్లరి నరేష్ మధ్య ఉన్న స్నేహం గురించి హృాఎదయాన్ని హత్తుకునే పాట ఇది. విజువల్స్ చిన్నప్పటి నుండి వారి బంధాన్ని చూపుతున్నాయి. వారి ప్రయాణం మనసుని కదిలించేలా వుంది. వారి బంధం చాలా బలంగా ఉంది. ఎంఎం కీరవాణి రాసిన సాహిత్యం స్నేహం గురించి గొప్పగా చెబుతుంది, శాండిల్య పిసాపాటి అద్భుతంగా ఆలపించారు. నాగార్జున, అల్లరి నరేష్ కెమిస్ట్రీ చాలా బాగుంది. నాగార్జున సరసన ఆశికా రంగనాథ్ కథానాయికగా నటి స్తుండగా, రాజ్ తరుణ్, మిర్నా మీనన్, రుక్సార్ ధిల్లాన్ ఇతర ముఖ్య తారాగణం. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్పై శ్రీనివాస చిట్టూరి భారీ బడ్జెట్తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పిస్తుండగా శివేంద్ర దాశరధి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ రచయిత ప్రసన్నకుమార్ బెజవాడ కథ, మాటలు అందించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.

# భీమా పవర్ ఫుల్ టీజర్



మాచో స్టార్ గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా' మేకర్స్ టీజర్ విడుదల చేసి ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేశారు. ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ హర్ష తెలుగు డెబ్యూ చేస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కెకె రాధామోహన్ లావిష్‌గా నిర్మిస్తునారు. యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత, అభ్యుత్థానమ ధర్మస్య తదా త్మానం సృజామ్యహమ్.. పరిత్రా ణాయ సాధూనాం వినాశాయ దుష్కృతామ్, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' అనే భగవద్గీత శ్లోకాల పవర్ ఫుల్ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభ మవుతుంది. ఈ రాక్షసుల్ని వేటాడే బ్రహ్మ రాక్షసుడు వచ్చాడ్రా 'అని బ్యాక్‌గ్రౌండ్‌లో వాయిస్ వినిపి స్తుంది. ఆ తర్వాత ఎద్దుపై కూర్చొని మ్యాసివ్, వైల్డ్ అవతారంలో పరిచయమయ్యారు గోపీచంద్. టీజర్ ఓపెనింగ్ ఆధ్యాత్మిక కంటెంట్‌తో మునిలు, దుష్ట శక్తులు కనిపిస్తాయి. ఇది ఎలివేషన్స్‌తో ఆడ్రినలిన్-పంపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. తర్వాత గోపీచంద్ పవర్ ఫుల్ ఎంట్రీ అద్భుతంగా ఆకట్టుకుంది. వీడియో సూచించినట్లుగా, ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆధ్యాత్మిక అంశాలతో కూడిన లార్జర్ దెన్ లైఫ్ కథగా వుంటుంది. గోపీచంద్ పోలీసు అవతార్లో మాచోగా కనిపించారు. ఖాకీలో పవర్-ప్యాక్డ్ లుక్‌లో గోపీచం ద్‌ని చూడటం అభిమానులకు, మాస్కి పండుగ. టీజర్‌లో విజువల్స్ అద్భుతంగా వున్నాయి. హర్ష తన అద్భుతమైన టేకిం గ్‌తో ఆకట్టుకున్నాడు. స్వామి జె గౌడ కెమెరా పనితనం అత్యద్భుతంగా ఉంది, సలార్ ఫేమ్ సంగీత దర్శకుడు రవి బస్రూర్ తన సెన్సేషనల్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో అదనపు ఎనర్జీని జోడించారు.

# శ్రీరంగనీతులు టీజర్

యువతరం భావోద్వేగాలతో, సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథలతో, సహజంగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా వుంటాయి. సరిగ్గా అలాంటి సినిమానే శ్రీరంగనీతులు. ఈ చిత్రం టీజర్ చూసిన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇదే ఫీల్ కలుగుతుంది. ప్రముఖ నటుడు తనికెళ్ల భరణిగారి ఆహ్లాదకరమైన పాత్ర చెప్పే మాటలతో ప్రారంభమై టీజర్ ఎంతో నేచురల్‌గా అనిపించే సంభాషణలతో, సన్నివేశాలతో ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కొనసాగుతుంది. విభిన్నమైన పాత్ర లతో, వైవిధ్యమైన సినిమాలతో సిని మాలు చేస్తూ వైవిధ్యమైన సినిమా లతో తమకంటూ ఓ గుర్తింవును క్రియేట్ చేసుకున్న సుహాస్, కార్తీక్రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం శ్రీరంగనీతులు. ప్రవీణ్ కుమార్ వీఎస్ఎస్ దర్శకుడు. రాధావి ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రమోషన్ కార్యక్రమాలకు ఇటీవల నూతన సంవత్సరం సందర్భంగా శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రా నికి సం బంధించిన టీజర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ సందర్భంగా దర్శకుడ చిత్ర విశే షాలను తెలియజేస్తూ ఈతరం యువత వారి ఆలోచ నలను, వారి ఎమో షన్స్‌ను ఏ విధంగా వుంటున్నాయి అనేది ఈ చిత్రంలో వుండే పాత్రల ద్వారా చూపిస్తున్నాం. సినిమాలో వుండే ఆసక్తికరమైన కథ, కథనాలను ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తూనే మనసుకు హత్తుకుంటాయి. కొత్తదనంతో పాటు పూర్తి కమర్షియల్ అంశాలతో రూపొందించిన చిత్ర మిది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ నేటి యువత ఆలోచనలు, కుటుంబ బంధాలు..ఎంటర్‌టైన్మెంట్ ఇలా అన్ని అంశాల కలయికతో దర్శకుడు చిత్రాన్ని అందరిని అలరించే విధంగా తెరకెక్కించాడు. తప్పకుండా చిత్రం అందరి ఆదరణ పొందుతుందనే నమ్మకం వుంది అన్నారు.



# ఫిబ్రవరి 9న ఈగల్



మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం 2024లో విడుదలవుతున్న భారీ అంచనాలున్న సినిమాల్లో ఒకటి. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల చేయాలని ముందునుంచి సన్నాహాలు చేశారు మేకర్స్. అయితే ఐదు చిత్రాలు పండగకు రావడంతో థియేటర్స్ రద్దీ ఏర్పడింది. ఈ క్రమంలో సినీ పరిశ్రమ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈగల్ చిత్రాన్ని వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నారు నిర్మాతలు. ఈ నేపథ్యంలో కొత్త రిలీజ్ డేట్ వెల్లడించారు. ఫిబ్రవరి 9న ఈగల్ చిత్రాన్ని గ్రాండ్ గా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు మేకర్స్. 'మన తెలుగు సినిమా సంక్షేమం కోసం ఒక అడుగు వెనక్కి వేస్తున్నాం. రావడంలో కొద్ది మార్పు, షాట్ టార్గెట్ లో కాదు ఈగల్ ఫిబ్రవరి 9, 2024 నుంచి" అని మాస్ మహారాజా రవితేజ ట్వీట్ చేశారు. 'ఈగల్ కొత్త రిలీజ్ డేట్ను తెలియజేస్తూ..'బాగు కోసం బరిలో రద్దీ తగ్గించాం. మొండోడి మనసు వుట్ట తేనె. సంక్రాంతి బరి నుంచి ఈగల్‌ను ఫిబ్రవరికి తీసుకొచ్చాం. అందరూ చూడాల్సిన జనరంజక చిత్రం ప్రదర్శించడానికి అంతే మొత్తంలో థియేటర్లు కావాల్సి ఉంటుంది. దర్శకుడు, టీమ్ పనిని ప్రేక్షకులు చూసి మెచ్చుకోవడానికి ఇరుకులేని వేదిక, సమయం కావాలి. వీటన్నింటినీ దృాఎష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకున్నారు. మారింది తేదీ మాత్రమే మాసోడి మార్క్ కాదు అని ఓ పోస్ట్ లో తెలియజేశారు మేకర్స్. మణిబాబు కరణం డైలాగ్స్ అందించారు. దావ్జాంద్ సంగీత సమకూరుస్తున్నారు. శ్రీనాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్.

# భూతద్దం భాస్కర్ నారాయణ టైటిల్ సాంగ్



శివ కందుకూరి హీరోగా 'భూతద్ధం భాస్కర్ నారాయణ' సినిమా రూపొందింది. స్నేహాల్ .. శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి, వురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో టీజర్ ప్రేక్షకుల్లో క్యురియాసిటీ పెంచింది. న్యూ ఏజ్ స్టార్ కంపోజర్ శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి టైటిల్ సాంగ్ ని విడుదల చేశారు మేకర్స్. శ్రీచరణ్ పాకాల స్వరపరిచి స్వయంగా పాడిన ఈ పాట చాలా క్యాచిగా వుంది. వురుషోత్తం రాజ్, సురేష్ బనిశెట్టి రాసిన లిరిక్స్ హీరో క్యారెక్టరైజేషన్ ని ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశాయి. పాటలో విజువల్స్ చాలా ఎట్రాక్టివ్‌గా వున్నాయి. రాశి సింగ్ కథానాయి కగా నటించిన ఈ చిత్రంలో అరుణ్ కుమార్, దేవి ప్రసాద్, వర్షిణి సౌందరరాజన్, శివ కుమార్, షఫీ, శివన్నారాయణ, కల్పలత ఇతర కీలక పాత్రలు పోషించారు. ఫిబ్రవరిలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# లవ్, మౌళి ఆడియో జూక్ బాక్స్



సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత లవ్, మౌళిగా సరికొత్తగా ప్రేక్షకులను పలకరించబోతున్నారు. విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియే షన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తో పాటు ద యాంథమ్ ఆఫ్ లవ్ మౌళి సాంగ్ మంచి స్పందనను రాబట్టుకుని సినిమాపై భారీగా అంచనాలను పెంచేశాయి. ఈ ప్రమోషనల్ కంటెంట్‌లో నవదీప్ డిఫరెంట్గా కనిపించడంతో ఈ సినిమా నవదీప్ 2.గా అభిమానులు వర్ణిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ఆడియో జూక్ బాక్స్ ని మాస్ మహారాజా రవితేజ విడుదల చేసి చిత్రయూనిట్‌కు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ ఈవెంట్‌లో ఈ చిత్ర పాటలను వినూత్నంగా విడుదల చేశారు. ఈ సినిమాలోని పాటలను ఎవరైతే పాడారో.. వారితోనే ఆ పాటను ఈ ఈవెంట్‌లో పాడించి.. అదే పాటను వారిచేతే విడుదల చేయించారు. అనంతరం పాటలన్నీ కలిపి ఉన్న జూక్‌బాక్స్‌ని స్టార్ హీరో రవితేజ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. రవితేజ నటించిన ఈగల్ చిత్రంలో నవదీప్ ఓ కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఈగల్ ట్రైలర్ చూస్తుంటే.. నవదీప్ పాత్రకు ఈ చిత్రంలో చాలా ప్రాముఖ్యత ఉందనేది అర్థమవుతోంది. లవ్, మౌళి సినిమాలోని పాట లను ఇలా వినూత్నంగా విడుదల చేయడం.. అలాగే మాస్ రాజా రవితేజ గారు జూక్ బాక్స్ విడుదల చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని హీరో నవదీప్ అన్నారు. నా ఆలోచన విధానానికి, నేను చేయాలను కుంటున్న సినిమాలకు లవ్, మౌళి దగ్గరగా అనిపించింది. అందుకే మీ ముందుకు సరికొత్త చిత్రంతో రాబోతు న్నానని నవదీప్ తెలిపారు. ఇంకా ఈ చిత్రానికి పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.